

ప్రజా న్యూస్

నెటవర్క్

నిజం.. సమాజం.. ప్రజా కోసం.. || తెలుగు దినపత్రిక ||



తెలంగాణ,ఆంధ్రప్రదేశ్,సంపుటి :01,సంచిక : 180,చీఫ్ ఎడిటర్ : వి.శివ కృష్ణ, వెల : 02,మంగళవారం, తేదీ : 03-11-2026

రాప్తాడు దాడిలో గాయపడిన బాలిక ఆరోగ్యంపై మంత్రి లోకేశ్ కీలక అప్‌డేట్



రాప్తాడు దాడిలో గాయపడిన బాలిక ఆరోగ్యంలో పురోగతి ఉందన్న మంత్రి లోకేశ్

స్పృహలోకి వచ్చిన బాలికను తల్లి పరామర్శించిందని వెల్లడి

సాయంత్రం వెంటిలేటర్ తొలగించే అవకాశం ఉందని డాక్టర్లు చెప్పినట్లు వెల్లడి

వైద్యుల పర్యవేక్షణలో చికిత్స కొనసాగుతుందని మంత్రి పోస్ట్

స్నేహితురాలు లక్ష్మికి కూడా ఆసుపత్రిలో చికిత్స అందుతోందని వెల్లడి

అమరావతి : రాప్తాడు జడ్పీ హైస్కూల్‌లో జరిగిన దాడిలో తీవ్రంగా గాయపడిన బాలిక ఆరోగ్యం క్రమంగా మెరుగుపడుతోందని మంత్రి నారా లోకేశ్ తెలిపారు. బెంగళూరులోని మణిపాల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాలిక ఆరోగ్య పరిస్థితిలో పురోగతి కనిపిస్తోందని వైద్యుల బృందం వెల్లడించినట్లు ఆయన ఎక్స్‌లో పేర్కొన్నారు. బాలిక స్పృహలో ఉందని, తల్లి ఆమెను పరామర్శించిందని తెలిపారు. వైద్యుల సూచనలను అర్థం చేసుకుని స్పందిస్తోందని వివరించారు. మిగతా..2లో

హైదరాబాద్ మెట్రో ఫేజ్-2కు రూ.150 కోట్ల నిధుల మంజూరు



నగర వాసులకు రాష్ట్ర ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది.

హైదరాబాద్ మెట్రో ఫేజ్-2 కోసం రూ.150 కోట్ల నిధులు విడుదల చేసింది.

హైదరాబాద్, నవంబర్ 2: నగర వాసులకు రాష్ట్ర ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. హైదరాబాద్ మెట్రో ఫేజ్-2 కోసం రూ.150 కోట్ల నిధులు విడుదల చేసింది. రుణం రూపంలో నిధుల విడుదలకు పాలనాపరమైన అనుమతులు మంజూరు చేసింది. 2026-27 బడ్జెట్‌లో మెట్రోకు ప్రభుత్వం రూ.500 కోట్లు కేటాయించిన సంగతి తెలిసిందే. ఇందులో తొలి విడతగా రూ.125 కోట్ల నిధుల మంజూరుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ మేరకు జీవో ఆర్టీ నెం.990 జారీ చేసింది. అలాగే ప్రతి నెలా నిధుల వినియోగంపై నివేదిక ఇవ్వాలని అధికారులను ఆదేశించింది. ప్రభుత్వం విడుదల చేసిన ఈ నిధులతో మెట్రో విస్తరణ పనులు వేగవంతం కానున్నాయి. హైదరాబాద్ మెట్రో ఫేజ్-2లో భాగంగా నాగోల్-శంషాబాద్ ఎయిర్‌పోర్ట్, రాయదుర్గ్- కోకాపేట్, ఎంజీబీఎస్-చాంద్రాయణగుట్ట, మిగతా..2లో

తెలంగాణలో లక్ష మంది విద్యార్థులకు
ఉచిత ఏఐ, క్లౌడ్ శిక్షణ



తెలంగాణలో లక్ష మంది విద్యార్థులకు ఉచితంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, క్లౌడ్ కంప్యూటింగ్ శిక్షణ అందించనున్నట్లు మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు.

హైదరాబాద్, నవంబర్ 2: తెలంగాణలో లక్ష మంది విద్యార్థులకు ఉచితంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), క్లౌడ్ కంప్యూటింగ్ శిక్షణ అందించనున్నట్లు మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. 'తెలంగాణ ఏఐ అండ్ క్లౌడ్ స్కిల్లింగ్ ఇనిషియేటివ్'లో భాగంగా అమెజాన్ వెబ్ సర్వీసెస్ సహకారంతో టాస్క్ ఆధ్వర్యంలో ఈ శిక్షణను చేపట్టనున్నట్లు చెప్పారు. ప్రభుత్వానికి, కళాశాలలకు, విద్యార్థులకు ఎలాంటి ఆర్థిక భారం లేదని.. రాష్ట్రంలోని 643 టాస్క్ అనుబంధ కళాశాలల్లో శిక్షణ అందిస్తామని వెల్లడించారు. విద్యార్థులకు ఏఐ, డేటా ఇంజినీరింగ్, మెషిన్ లెర్నింగ్, జనరేటివ్ ఏఐలో శిక్షణ ఇవ్వనున్నట్లు మంత్రి చెప్పుకొచ్చారు.

తెలంగాణలో కాంగ్రెస్‌ను కూకటివేళ్లతో పెకిలిస్తాం..
మహా పాదయాత్రలో అమిత్ షా

- 'ప్రజాస్వామ్యాన్ని రక్షిద్దాం - అరాచకవాదాన్ని అంతం చేద్దాం'
- పేరిట బీజేపీ నిర్వహిస్తున్న మహా పాదయాత్రలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా పాల్గొని ఆ పార్టీ శ్రేణులను ఉత్సాహపరిచారు.
- అనంతరం ఆయన బహిరంగ సభలో ప్రసంగించారు.



హైదరాబాద్, నవంబర్ 2: 'ప్రజాస్వామ్యాన్ని రక్షిద్దాం - అరాచకవాదాన్ని అంతం చేద్దాం' పేరిట బీజేపీ నిర్వహిస్తున్న మహా పాదయాత్రలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా పాల్గొని ఆ పార్టీ శ్రేణులను ఉత్సాహపరిచారు. తెలంగాణలో కాషాయ పార్టీని అధికారంలోకి తీసుకురావాలంటే తనతోపాటే నినాదాలు చేయాలని ఆయన ప్రజలను కోరారు. అనంతరం అమిత్ షా బహిరంగ సభలో ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణలో కాంగ్రెస్ కూకటివేళ్లతో పెకిలించేద్దామని ప్రభుత్వాన్ని అన్నారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడి, ఇక్కడి అరాచకశక్తులను తుదముట్టిద్దామని చెప్పారు. త్వరలో తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రాబోతోందని కేంద్ర హోంమంత్రి ధీమా వ్యక్తం చేశారు.

రాహుల్ ఒక చొరబాటుదారుడు..

అనంతరం అమిత్ షా కాంగ్రెస్ పార్టీ పై మండిపడ్డారు. ఢిల్లీలో ఆ పార్టీ నిర్వహించింది ఓట్ బచావో ర్యాలీ కాదని, మిగతా..2లో



హైదరాబాద్‌ను పరిశుభ్రమైన,
ట్రాఫిక్ ఫ్రీ సిటీగా తీర్చిదిద్దడమే లక్ష్యం

- హైదరాబాద్‌ని పరిశుభ్రమైన, ట్రాఫిక్ ఫ్రీ నగరంగా తీర్చిదిద్దాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.
- భాగ్యనగరంలో ఎక్కడా చెత్త కనిపించకూడదని అధికారులను ఆదేశించారు.

హైదరాబాద్: హైదరాబాద్‌ని పరిశుభ్రమైన, ట్రాఫిక్ ఫ్రీ నగరంగా తీర్చిదిద్దాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. భాగ్యనగరంలో ఎక్కడా చెత్త కనిపించకూడదని అధికారులను ఆదేశించారు. మిగతా..2లో

అమెరికా మధ్యంతర ఎన్నికల్లో
డెమొక్రాట్లు గెలిస్తే.. 'వీటో'తో అడ్డుకుంటా

మధ్యంతర ఎన్నికల్లో డెమొక్రాట్లు గెలిచి, కాంగ్రెస్‌పై పట్టు సాధిస్తే, వారు ప్రతిపాదించే బిల్లులను అడ్డుకోవడానికి తన వీటో అధికారాన్ని వాడుకుంటానని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్పష్టం చేశారు.




ఢిల్లీ : కాంగ్రెస్ ఉభయ సభల్లో లేదా ఏదైనా ఒక సభలో రిపబ్లికన్లు మెజారిటీ కోల్పోతే తాను 'మిస్టర్ వీటో' (వీటీ ఎవ్‌శి) గా మారతానని ట్రంప్ వ్యాఖ్యానించారు. 'ది న్యూయార్క్ పోస్ట్' జర్నలిస్ట్ మిరాండా డివైన్ నిర్వహిస్తున్న 'పాడ్ ఫోర్స్ వన్' పోడ్‌కాస్ట్ ఇంటర్వ్యూలో ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారు. డెమొక్రాట్ల నియంత్రణలోని కాంగ్రెస్‌ను ఎలా ఎదుర్కొంటారని అడిగిన ప్రశ్నకు.. "నేను 'మిస్టర్ వీటో'గా మారతాననుకుంటున్నాను.. దేశాన్ని నాశనం చేయడానికి నేను వారిని అనుమతించను" అని ట్రంప్ సమాధానం ఇచ్చారు.

మిస్టర్ వీటోగా...

డెమొక్రాట్లు పంపే బిల్లులను తాను తిరస్కరిస్తానని, వీటో అధికారాన్ని ఉపయోగించి తద్వారా వారిని చర్చల వేదికపైకి తీసుకొచ్చేల చేస్తానని ఆయన వివరించారు. "వారు అనేక బిల్లులను పంపుతారు, మీరు వాటిని వీటో చేస్తారు. ఒకటో రెండో నెలలు అన్ని బిల్లులు వీటో అయిన తర్వాత, సమయం వృధా అవుతోందని గ్రహించి వారు వచ్చి మనతో మిగతా..2లో

అంతరిక్షంలో చైనా
రహస్య విమానం.. అమెరికా నిఘా



★ భూమి చుట్టూ కక్ష్యలో తిరుగుతున్న ఈ రోబోటిక్ అంతరిక్ష విమానం గతంలో అంతరిక్షంలో గుర్తుతెలియని వస్తువును విడుదల చేయడం ద్వారా వార్తల్లో నిలిచింది.

★లో ఎర్త్ ఆర్బిట్ లో గుర్తుతెలియని వస్తువులను విడుదల చేసినట్లు గతంలో పలు నివేదికలు వెల్లడించాయి.

ఢిల్లీ : చైనా అత్యంత రహస్యమైన అంతరిక్ష విమానం "షెన్లాంగ్" కు చెందిన ఒక ఫోటో సంచలనంగా మారింది. మిగతా..2లో

దీపావళి రోజు బాణాసంచా కాల్చేందుకు
సుప్రీంకోర్టు అనుమతి- రాత్రి 8-10గంటల వరకు మాత్రమే!

- ఢిల్లీ- ప్రాంతంలో పర్యావరణహిత బాణాసంచా కాల్చేందుకు సుప్రీంకోర్టు అనుమతించింది.
- ఆస్పత్రులు, వృద్ధాశ్రమాలతో పాటు మరికొన్ని ప్రాంతాలకు అనుమతి లేదని ఉత్తర్వుల్లో పేర్కొంది.త



దీపావళి పండగ సందర్భంగా దిల్లీ-ప్రాంతంలో పర్యావరణ హిత బాణాసంచా కాల్చేందుకు సుప్రీంకోర్టు అనుమతించింది. కేవలం నవంబర్ 7, 8 తేదీల్లో అది కూడా ఉదయం 6నుంచి 7గంటల వరకు, మళ్లీ సాయంత్రం 8నుంచి 10గంటల మధ్య మాత్రమే హరిత టపాసులు పేల్చుకోవాలని స్పష్టంచేసింది. ఆస్పత్రులు, నర్సింగ్‌హోమ్‌లు, విద్యా సంస్థలు, వృద్ధాశ్రమాలు, ప్రాథమిక, జిల్లా ఆరోగ్య కేంద్రాలతోపాటు సైలెన్స్ జోన్‌లుగా నోటిఫై చేసిన అన్ని ప్రాంతాలకు 300 మీటర్ల పరిధి లోపు ఎలాంటి క్రాకర్స్ పేల్చడానికి అనుమతి లేదని సుప్రీంకోర్టు పేర్కొంది. బేరియంతో తయారైన బాణాసంచాతో పాటుగా గ్రీన్‌క్రాకర్స్‌గా ధ్రువీకరించని బాణాసంచా విక్రయాలను ఎట్టిపరిస్థితుల్లో జరగకుండా గట్టి చర్యలు తీసుకోవాలని స్పష్టంచేసింది. అలాగే హండ్రెడ్ వాలా, తౌజండ్ వాలా వంటి టపాసులను పేల్చకుండా చూడాలని ఆదేశించింది. నవంబర్ 9 నుంచి టపాసులపై మళ్లీ పూర్తి స్థాయి నిషేధం అమల్లోకి వస్తుందని పేర్కొంది.

మిగతా..2లో

రీపోలింగ్ అన్ని కేంద్రాల్లో
నిర్వహించాలి



- చంద్రబాబు ప్రభుత్వంపై ఏపీసీసీ చీఫ్ షర్మిల తీవ్ర విమర్శలు
- ఎన్నికల్లో భారీగా రిగ్గింగ్, దౌర్జన్యాలకు పాల్పడ్డారని ఆరోపణ
- రిగ్గింగ్‌లో చంద్రబాబు సౌత్ బీహార్‌ను మించిపోయారని వ్యాఖ్య
- అక్రమాలు జరిగిన చోట రీ-పోలింగ్ నిర్వహించాలని ఈసీకి డిమాండ్
- దోషులైన అధికారులపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి

ప్రతి మండలంలో కూటమి జెండాలు రెపరెపలాడాలి

జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలపై చంద్రబాబు దిశానిర్దేశం

- రాష్ట్రంలోని 28 జిల్లా పరిషత్ స్థానాలనూ కైవసం చేసుకోవాలని లక్ష్య నిర్దేశం
- కూటమి పార్టీల నేతలు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని సూచన
- పట్టణ స్థానిక ఎన్నికల కౌంటింగ్‌లో అప్రమత్తంగా ఉండాలని దిశానిర్దేశం
- తుఫాన్ల సమయంలోనూ ఎన్నికలు, పాలనపై ఏకకాలంలో దృష్టి సారించామన్న సీఎం



ఎన్నికల సంఘం అధికార పార్టీకి
కొమ్ముకాయడం దారుణం



- పులివెందులలో 70 బూత్‌లలో ఏజెంట్లను తరిమేశారని ఆరోపణ
- 4 బూత్‌లలో రీపోలింగ్ పెట్టడం కంటితుడుపు చర్య అని విమర్శ
- ఎన్నికల అక్రమాలపై న్యాయపోరాటం చేస్తామని స్పష్టం

అమరావతి: రాష్ట్ర ఎన్నికల సంఘం ముఖ్యమంత్రి చంద్రబాబుకు తొత్తుగా మారిందని వైసీపీ అధినేత జగన్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. మున్సిపల్ ఎన్నికల పోలింగ్‌లో రాష్ట్రవ్యాప్తంగా జరిగిన అక్రమాలే ఇందుకు నిదర్శనమని ఆయన 'ఎక్స్' వేదికగా విమర్శించారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడాల్సిన వ్యవస్థే అధికార పార్టీకి కొమ్ముకాయడం దారుణమని ఆయన మండిపడ్డారు. పులివెందులలో 80 పోలింగ్ బూత్‌లకు గాను 70 చోట్ల తమ పార్టీ ఏజెంట్లను టీడీపీ గూండాలు అడ్డుకున్నారని జగన్ ఆరోపించారు. పోలీసుల మిగతా..2లో

మొదటి పేజి తరువాయి

ఎన్నికల సంఘం అధికార పార్టీకి కొమ్ముకాయడం దారుణం: జగన్

సహకారంతోనే బయట ప్రాంతాల నుంచి వచ్చిన వారు దాడులకు పాల్పడి, తమ ఏజెంట్లను బూత్‌ల నుంచి బయటకు లాగేశారని తెలిపారు. ఓటర్ల స్లిప్పులు లాక్కొని, బూత్‌లను ఆక్రమించి రిగ్గింగ్, సైక్లింగ్‌కు పాల్పడ్డారని, వీటికి స్పష్టమైన వీడియో ఆధారాలున్నాయని పేర్కొన్నారు. అయితే, 70 బూత్‌లలో అక్రమాలు జరిగితే, కేవలం 4 బూత్‌లలో మాత్రమే రీపోలింగ్‌కు ఆదేశించడం దారుణమని జగన్ అన్నారు. ఇది ప్రజలను మభ్యపెట్టే కంటితుడుపు చర్య కాదా అని ఆయన ప్రశ్నించారు. ఇలాంటి వాటిని స్వేచ్ఛాయుత ఎన్నికలు అంటారా? అంటూ ఎన్నికల సంఘం తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ తరహా ఘటనలు కేవలం పులివెందులకే పరిమితం కాలేదని, రాష్ట్రవ్యాప్తంగా జరిగాయని జగన్ తెలిపారు. కడప, తిరుపతి, కర్నూలు, గుంటూరు, విజయవాడ, విశాఖపట్నం కార్పొరేషన్లతో పాటు మాచర్ల, కుప్పం, పుత్తూరు, నంద్యాల వంటి అనేక మున్సిపాలిటీల్లోనూ అక్రమాలు జరిగాయని ఆరోపించారు. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ఈ అక్రమాలపై న్యాయపోరాటం చేస్తామని... గెలుపు ఆలస్యమైనా అంతిమంగా న్యాయం, ధర్మమే గెలుస్తాయని ఆయన పునరుద్ఘాటించారు.

రీపోలింగ్ అన్ని కేంద్రాల్లో నిర్వహించాలి

అమరావతి: ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వంపై ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. రాష్ట్రంలో జరిగిన ఎన్నికల్లో అధికార కూటమి భారీ ఎత్తున రిగ్గింగ్, దౌర్జన్యాలకు పాల్పడిందని, ఇది ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమేనని ఆమె ఆరోపించారు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా ఒక ప్రకటన విడుదల చేశారు. "రిగ్గింగ్ అనే పదానికి కూటమి ప్రభుత్వం కొత్త నిర్వచనం ఇచ్చింది. రిగ్గింగ్ చేయడంలో చంద్రబాబు సౌత్ బీహార్‌ను మరిపించారు. ప్రజల్లో మద్దతు లేక, ఓటమి భయంతోనే బూత్ క్యాప్చరింగ్, దొంగ ఓట్లతో గెలవాలని చూడటం సిగ్గుచేటు" అని షర్మిల విమర్శించారు. ఎన్నికల సంఘాన్ని బానిసగా చేసి, ప్రజల తీర్పును అపహాస్యం చేశారని, ఇది దేశ ఎన్నికల చరిత్రలోనే ఒక చీకటి అధ్యాయమని ఆమె అభివర్ణించారు. ఒకవైపు పారదర్శకత అని నీతులు చెబుతూ, మరోవైపు అధికారాన్ని అడ్డుపెట్టుకుని ఎన్నికల వ్యవస్థను శాసించడం ఎలాంటి ప్రజాస్వామ్యమని షర్మిల ప్రశ్నించారు. ప్రశాంత వాతావరణంలో కాకుండా, రాష్ట్రవ్యాప్తంగా భయానక పరిస్థితుల్లో, దాడులు, దౌర్జన్యాల మధ్య ఎన్నికలు జరిగాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ అక్రమాలపై రాష్ట్ర ఎన్నికల సంఘం తక్షణమే స్పందించాలని షర్మిల డిమాండ్ చేశారు. బూత్ క్యాప్చరింగ్, దొంగ ఓట్లు, దౌర్జన్యాలు జరిగినట్లు వీడియో ఆధారాలు ఉన్న ప్రతి పోలింగ్ కేంద్రంలో వెంటనే పోలింగ్ రద్దు చేసి, రీ-పోలింగ్ నిర్వహించాలని కోరారు. అన్ని పోలింగ్ కేంద్రాల్లోని వెబ్‌కాస్టింగ్, సీసీటీవీ ఫుటేజ్‌లను నిష్పక్షపాతంగా పరిశీలించాలని, అక్రమాలకు సహకరించిన రిటర్నింగ్, ప్రిసైడింగ్ అధికారులు, పోలీసులపై కఠిన క్రమశిక్షణా చర్యలు తీసుకోవాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

రాప్తాడు దాడిలో గాయపడిన బాలిక ఆరోగ్యంపై మంత్రి లోకేశ్ కీలక అప్‌డేట్

పరిస్థితి ఇలాగే మెరుగుపడితే గురువారం సాయంత్రం వెంటిలేటర్ సపోర్ట్ తొలగించే అవకాశం ఉందని వైద్యులు భావిస్తున్నట్లు చెప్పారు. బాలిక త్వరగా పూర్తిగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఇదే ఘటనలో గాయపడిన మరో బాలిక లక్ష్మి ధైర్యసాహసాలను లోకేశ్ ప్రత్యేకంగా ప్రస్తావించారు. ఓ వ్యక్తి రంపంతో పాఠశాలలోకి ప్రవేశించి దాడికి పాల్పడిన సమయంలో లక్ష్మి భయపడి పారిపోకుండా తన స్నేహితురాలిని కాపాడేందుకు ముందుకు వెళ్లిందని తెలిపారు. ఆమెను రక్షించే ప్రయత్నంలో తాను కూడా తీవ్రంగా గాయపడిందని పేర్కొన్నారు. తనను తాను కాపాడుకునే అవకాశం ఉన్నా.. స్నేహితురాలికి అండగా నిలిచిందని ప్రశంసించారు. ప్రస్తుతం ఇద్దరు బాలికలూ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారని లోకేశ్ తెలిపారు. లక్ష్మికి కూడా మెరుగైన వైద్యం అందిస్తున్నామని, రెండు కుటుంబాలకూ ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. రాష్ట్రంలోని ఏ పాఠశాల తరగతి గదిలోనూ చిన్నారులు అభద్రతకు గురికాకుండా అవసరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

హైదరాబాద్ మెట్రో ఫేజ్-2కు రూ.150 కోట్ల నిధుల మంజూరు

మియాపూర్-పటాన్‌చెరు, ఎల్‌బీనగర్ - హయత్‌నగర్ కారిడర్లు నిర్మించాలని ప్రభుత్వం ప్రతిపాదనలు చేసింది. అలాగే శంషాబాద్ ఎయిర్‌పోర్ట్-భారత్ ఫ్యూచర్‌సిటీ, జేబీఎస్-మేడ్చల్, జేబీఎస్ - శామీర్‌పేట్ కారిడర్ల నిర్మాణం చేపట్టాలని ప్రతిపాదించింది.

హైదరాబాద్‌ను పరిశుభ్రమైన, ట్రాఫిక్ ఫ్రీ సిటీగా తీర్చిదిద్దడమే లక్ష్యం

ప్రతిరోజూ ఇంటింటికీ చెత్త సేకరణ జరగాల్సిందేనని తేల్చిచెప్పారు. ఈ విషయంలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. సీఎం రేవంత్ రెడ్డి ఇవాళ (సోమవారం) మున్సిపల్ శాఖ ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చెత్త నిర్వహణ, ట్రాఫిక్ సమస్యలపై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. హైదరాబాద్‌లో నిర్మాణ వ్యర్థాల తరలింపునకు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. వ్యర్థాల తరలింపులో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చర్యలు చేపట్టాలన్నారు. అలాగే, గ్రీన్ ట్యాంకర్ల ద్వారా శుద్ధి చేసిన నీటి సరఫరాను విస్తరించాలని సూచించారు. నిర్మాణ పనులు, పార్కులు, గ్రీనరీ నిర్వహణ వంటి అవసరాలకు శుద్ధి చేసిన నీటినే వినియోగించాలని ఆదేశించారు. జీహెచ్ఎంసీతో పాటు సీఎంసీ, ఎంఎంసీ పరిధుల్లోనూ గ్రీన్ వాటర్ సరఫరాను పెంచాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. మరోవైపు, నగరంలో ట్రాఫిక్ సమస్యలకు చెక్ పెట్టేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. సిగ్నల్ ఫ్రీ ట్రాఫిక్ కోసం అండర్‌పాస్‌లు, ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. ట్రాఫిక్ సిగ్నళ్ల వద్ద వాహనాలు నిలిచిపోవడంతో నగరవాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన పేర్కొన్నారు. పక్కా ప్రణాళికలతో ఈ సమస్యకు పరిష్కారం చూపాలని అధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు.

తెలంగాణలో లక్ష మంది విద్యార్థులకు ఉచిత ఏఐ, క్లౌడ్ శిక్షణ

ఇంజినీరింగ్ విద్యార్థులతో పాటు ఆర్ట్స్, కామర్స్ విద్యార్థులకూ ప్రత్యేక కోర్సులను అందుబాటులో ఉంటాయన్నారు. తద్వారా ఏడాది పాటు 900కు పైగా డిజిటల్ కోర్సులను విద్యార్థులు ఉచితంగా వినియోగించుకునే అవకాశం ఉంటుందన్నారు. గ్లోబల్ సర్టిఫికేషన్ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు డిస్కౌంట్ వోచర్లు అందిస్తామన్నారు. విద్యార్థులకు హ్యాకథాన్లు, ఇండస్ట్రీ కనెక్ట్ సెషన్లు నిర్వహించనున్నట్లు తెలిపారు. శిక్షణ పూర్తి చేసిన అర్హులకు ప్రత్యేక జాబ్ మేళాలు నిర్వహిస్తామన్నారు. కళాశాల అధ్యాపకులకూ ప్రపంచస్థాయి ఏఐ, క్లౌడ్ శిక్షణ ఇవ్వనున్నట్లు చెప్పారు. లక్ష మంది యువతకు అంతర్జాతీయ స్థాయి సాంకేతిక నైపుణ్యాలను అందించడమే లక్ష్యమని మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు.

అంతరిక్షంలో చైనా రహస్య విమానం.. అమెరికా నిఘా నివేదికలో కీలక వివరాలు.!



అమెరికా నిఘా సంస్థ విడుదల చేసిన రక్షణ ముప్పు అంచనా నివేదికలో దీని గురించి ఉంది. భూమి చుట్టూ కక్ష్యలో తిరుగుతున్న ఈ రోబోటిక్ అంతరిక్ష విమానం గతంలో అంతరిక్షంలో గుర్తుతెలియని వస్తువును విడుదల చేయడం ద్వారా వార్తల్లో నిలిచింది. గత ఆరేళ్లుగా ఇది అంతరిక్షంలో తన కార్యకలాపాలను నిర్వహిస్తోంది. లో ఎర్త్ ఆర్బిట్ లో గుర్తుతెలియని వస్తువులను విడుదల చేసినట్లు గతంలో పలు నివేదికలు వెల్లడించాయి. దీనిపై వార్తలు రావడంతో పలు సంస్థలు, వ్యక్తులు భూమిపై ఉన్న రాడార్లు, ఇతర సాంకేతిక పరికరాల సహాయంతో దీనిని ట్రాక్ చేస్తున్నారు. తాజాగా వెలువడిన ఫోటోలను 2024లో మ్యాక్సర్ టెక్నాలజీస్ శాటిలైట్ తీసింది. సుమారు 90 కిలోమీటర్ల దూరం నుంచి దీనిని ఫోటో తీసింది. అమెరికా డిఫెన్స్ ఇంటెలిజెన్స్ ఏజెన్సీ రూపొందించిన థ్రెట్ అసెస్మెంట్ నివేదికలో ఈ చిత్రం ఉంది. అంతరిక్షంలోకి వెళ్లిన వస్తువుల్ని కక్ష్యలో ప్రవేశపెట్టడం, వాటిపై ప్రయోగాలు నిర్వహించడం, తిరిగి భూమిని చేరుకునే సామర్థ్యాలు ఈ అంతరిక్ష విమానానికి ఉన్నాయని నివేదిక పేర్కొంది. అంతరిక్షంలో మరో ఉపగ్రహానికి ఈ విమానం అనుసంధానమై ఉన్నట్లు ఫోటోలో కనిపిస్తోంది. దీని సోలార్ ప్యానెల్స్ విస్తరించి ఉన్నాయి. విమానం వెనక భాగంలో పేలోడ్ తలుపు కూడా తెరిచి ఉన్నట్లు ఫోటోలో కనిపిస్తోంది. షెన్‌లాంగ్ రపునర్వినియోగించగల అంతరిక్ష విమానం. ఇది అమెరికాకు చెందిన బోయింగ్ నిర్మిత శ-37దీ అంతరిక్ష విమానాన్ని పోలి ఉంటుంది. రాకెట్ ద్వారా అంతరిక్షంలోకి పంపిన తర్వాత కక్ష్యలోకి చేరుకుని విమానంలా మళ్లీ భూమిపై ల్యాండ్ అవుతుంది. ప్రస్తుతం ఇది నాలుగో మిషన్ కోసం అంతరిక్షంలో ఉంది. ఈ ఏడాది ఫిబ్రవరి 7న చైనాలోని జియుక్వాన్ శాటిలైట్ సెంటర్ నుంచి లాంగ్ మార్చ్ -2 ఎఫ్ రాకెట్ ద్వారా దీన్ని ప్రయోగించారు. షెన్‌లాంగ్‌కు సంబంధించి ఇప్పటి వరకు చైనా ఎలాంటి ఫోటో విడుదల చేయలేదు. అయితే, ప్రస్తుతం ఫోటోను బట్టి ఈ అంతరిక్ష విమానం పొడవు సుమారు 26 అడుగులు ఉన్నట్లు అంచనా వేస్తున్నారు.

తెలంగాణలో కాంగ్రెస్‌ను కూకటివేళ్లతో పెకిలిస్తాం.. మహా పాదయాత్రలో అమిత్ షా

మొదటి పేజి తరువాయి

అది చొరబాటుదారులను కాపాడే ప్రయత్నమని ఆయన విమర్శించారు. 'రాహుల్ గాంధీ కూడా ఒక చొరబాటుదారుడు. కాంగ్రెస్.. చొరబాటుదారులను ఓటుబ్యాంక్‌గా చూస్తోంది. చొరబాటదారుల ఓట్లు తొలగించొద్దా? ఒక వ్యక్తికి రెండు ఓట్లు ఉంటే తొలగించాలా.. వద్దా?'అని ప్రశ్నించారు. దొంగ ఓట్లు తొలగిస్తుంటే రాహుల్‌కు కడుపుమండుతోందని ధ్వజమెత్తారు. సర్ ప్రక్రియను ఆపాలని కాంగ్రెస్ అండ్ కంపెనీ కుట్ర చేస్తోందని, 13 కోట్ల ఓట్లు తొలగించారని రాహుల్ అబద్ధాలు చెబుతున్నారని అమిత్ షా ఆరోపించారు. 'సర్ జరగకముందూ అనేక ఎన్నికల్లో బీజేపీ గెలిచింది. సర్ కారణంగానే మేం అధికారంలోకి వచ్చామని రాహుల్ అంటున్నారు. మరి రాహుల్ ఎంపీ అయింది కూడా సర్ వల్లేనా'



అంటూ కేంద్ర హోంమంత్రి చురకలంటించారు. జీవితంలో రాహుల్ ప్రధాని కాలేరని, మాక్ పార్లమెంట్‌లో ప్రధాని సీట్‌లో కూర్చొని సంబరపడాల్సిందేనని ఎద్దేవా చేశారు. తాము సర్‌పై చర్చించేందుకు సిద్ధమని కాంగ్రెస్ పార్టీకి సవాలు విసిరారు.

ఆర్ఆర్ ట్యాక్స్ వసూలు చేస్తున్నారు

ఈవీఎంలతోనే కేంద్రంలో బీజేపీ గెలిచిందనుకుంటే, తెలంగాణలో రేవంత్ ఎలా గెలిచారని అమిత్ షా ప్రశ్నించారు. రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి ఎంత ప్రయత్నించినా చొరబాటుదారులకు ఓటు దక్కనివ్వబోమని నొక్కి చెప్పారు. 'ప్రస్తుతం దేశవ్యాప్తంగా కాంగ్రెస్ వెంటిలేటర్‌పై ఉంది. అలాంటి పార్టీ మోదీని అడ్డుకుంటుందా? కాంగ్రెస్‌ను రాహుల్ గాంధీ కాపాడలేరు'అని పేర్కొన్నారు. 'తెలంగాణలో ఆర్ఆర్ ట్యాక్స్ వసూలు చేస్తున్నారు. ఆర్ఆర్ అంటే రేవంత్ టూ రాహుల్ ట్యాక్స్. రాహుల్‌కు రేవంత్ కప్పం కడుతున్నారు' అని అమిత్ షా ఆరోపించారు. తెలంగాణలో 6 గ్యారెంటీలు అమలు కావట్లేదని ఆయన విమర్శించారు.

ప్రతి మండలంలో కూటమి జెండాలు రెపరెపలాడాలి: జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలపై చంద్రబాబు దిశానిర్దేశం

మొదటి పేజి తరువాయి

అమరావతి : రాష్ట్రంలోని ప్రతి మండలంలోనూ తెలుగుదేశం, జనసేన, బీజేపీ కూటమి జెండాలు రెపరెపలాడాలని, ఆ దిశగా ఎంపీటీసీ స్థానాల్లో పైచేయి సాధించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. గ్రామీణ స్థానిక సంస్థల ఎన్నికలే లక్ష్యంగా కూటమి పార్టీల ముఖ్యనేతలతో ఆయన సోమవారం టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశంలో మంత్రి నాదెండ్ల మనోహర్, బీజేపీ ఏపీ అధ్యక్షుడు మాధవ్‌తో పాటు పలువురు ముఖ్య నేతలు పాల్గొన్నారు. జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై, పట్టణ స్థానిక సంస్థల ఎన్నికల కౌంటింగ్‌లో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేశారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలు అత్యంత కీలకమని చంద్రబాబు నొక్కిచెప్పారు. రాష్ట్రంలోని 28 జిల్లా పరిషత్ చైర్మన్ స్థానాలనూ కూటమి పార్టీలే కైవసం చేసుకోవాలని, అందుకు అనుగుణంగా జెడ్పీటీసీ స్థానాలను గెలుచుకోవాలని లక్ష్యం నిర్దేశించారు. కేంద్రం, రాష్ట్రంతో పాటు స్థానికంగానూ ఎన్డీఏ ప్రభుత్వమే ఉంటే అభివృద్ధి పరుగులు పెడుతుందని ఆయన అన్నారు. ఇప్పటికే గ్రామీణ ప్రాంతాల్లో రూ.1.50 లక్షల కోట్ల విలువైన అభివృద్ధి పనులు జరుగుతున్నాయని, ప్రతి ఇంటికీ సంక్షేమం అందించామని గుర్తుచేశారు. ప్రజల ఆశలు నెరవేర్చేలా సుపరిపాలన అందిస్తున్నామని, ఈ విషయాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని సూచించారు. ఈ లక్ష్య సాధన కోసం కూటమి పార్టీల నేతలు, కార్యకర్తలు పూర్తి సమన్వయంతో పనిచేయాలని చంద్రబాబు స్పష్టం చేశారు. కూటమి స్ఫూర్తితో అందరూ ఉమ్మడి కార్యాచరణ చేపట్టాలన్నారు. స్థానిక ఎన్నికలపై తాను, పవన్ కల్యాణ్, మాధవ్ నిరంతరం చర్చించుకుంటున్నామని తెలిపారు. ఇటీవల జరిగిన పట్టణ స్థానిక సంస్థల ఎన్నికల్లో పోలింగ్ శాతం తక్కువగా నమోదైందని, జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల్లో మాత్రం పెద్ద ఎత్తున పోలింగ్ జరిగేలా చూడాలని ఆదేశించారు. కూటమి ఓటర్లందరూ తమ ఓటు హక్కు వినియోగించుకునేలా ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. పట్టణ స్థానిక సంస్థల ఎన్నికలు ప్రశాంతంగా జరగడంపై సంతృప్తి వ్యక్తం చేసిన సీఎం, పులివెందులలో హింస సృష్టించేందుకు కొందరు ప్రయత్నించినా కూటమి నేతలు సంయమనం పాటించారని అభినందించారు. త్వరలో



జరగనున్న కౌంటింగ్ ప్రక్రియలోనూ అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. ఒకవైపు ఎన్నికల హడావుడి ఉన్నప్పటికీ, మరోవైపు 'అర్నబ్', 'మురసు' తుపానుల సహాయక చర్యలను సమర్థంగా చేపడుతున్నామని, విరిగిన స్తంభాలను పునరుద్ధరించి విద్యుత్ సరఫరాను గాడిలో పెట్టామని చంద్రబాబు వివరించారు. ఏపీలో ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల పోలింగ్ నవంబరు 5న జరగనుండగా, నవంబరు 7న ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితాలు వెల్లడించనున్నారు.

దీపావళి రోజు బాణాసంచా కాల్చేందుకు సుప్రీంకోర్టు అనుమతి- రాత్రి 8-10గంటల వరకు మాత్రమే!

మొదటి పేజి తరువాయి

'కాలుష్యంపై ఎప్పటికప్పుడు సమీక్ష జరగాలి'

గతంలో తాము ఇచ్చిన ఆదేశాల ప్రకారం అధికారులు తీసుకున్న చర్యలు ఆశించిన ఫలితాలను ఇవ్వలేదని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది. సమస్య అంతా కోర్టు ఆదేశాలను క్షేత్రస్థాయిలో అమలు చేయడంలోనే ఉందని, సంబంధిత అధికారులు, విభాగాల మధ్య మెరుగైన సమన్వయం ఉండాలని కోర్టు అభిప్రాయపడింది. పండుగ సీజన్‌లోనే కాకుండా, ఆ తర్వాత కూడా పర్యావరణ కాలుష్యం, దాని పర్యవసాన ప్రభావాలపై ఎప్పటికప్పుడు సమీక్ష జరగాలని పేర్కొంది. కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి, దిల్లీ కాలుష్య నియంత్రణ కమిటీ నిర్వహించే వివిధ పర్యవేక్షణ కేంద్రాల నుంచి ఏక్యూఐ డేటాను సేకరించాలని ధర్మాసనం పేర్కొంది. పర్యావరణ కాలుష్యాన్ని తగ్గించే దిశగా ప్రజారోగ్య అధికారులతో సహా సంబంధిత వర్గాల మధ్య మరింత చర్చ, సంప్రదింపులు జరపాలని న్యాయస్థానం అభిప్రాయపడింది. "కాలుష్యం కారణంగా రోగుల సంఖ్యలో పెరుగుదల, అలాగే మరణాలు పెరగడం, వాటికి సంబంధించిన గణాంకాలను దిల్లీ-ఎన్‌సీఆర్ వ్యాప్తంగా ఉన్న



ఆసుపత్రులు, ఆరోగ్య సంరక్షణ కేంద్రాల నుంచి సేకరించాలి. మానవులతో పాటు, ప్రతి జీవిలో, ప్రతి రూపంలోనూ జీవం ఉంటుంది. ప్రకృతిలోని గాలి, నీరు, అగ్ని, భూమి, ఆకాశం అనే పంచభూతాలను దేవుళ్లుగా భావించి పూజించే సంస్కృతి మనది. అందువల్ల ఏ మతాచారమైనా ఈ ఉన్నతమైన ఆలోచనలకు అనుగుణంగానే ఉండాలి" అని న్యాయస్థానం పేర్కొంది. పటాకులు కాల్చడం అనేది పండుగ వేడుకల్లో భాగంగా మారినప్పటికీ, అది గాలి, ధ్వని కాలుష్యానికి కారణమవుతుందని ధర్మాసనం ఆందోళన వ్యక్తం చేసింది. ఈ అనియంత్రిత పద్ధతి వల్ల పటాకులు కాల్చేవారితో పాటు సమాజంలోని ప్రతి ఒక్కరూ, ముఖ్యంగా చిన్న పిల్లలు, దివ్యాంగులు, వృద్ధులు తీవ్రంగా ప్రభావితమవుతున్నారని హెచ్చరించింది.

నటి దియామీర్జా ఉన్న దీపావళి వీడియో తొలగింపు

ఇదిలా ఉండగా, పర్యావరణహితంగా దీపావళి పండగను చేసుకోవాలంటూ బృహన్ ముంబయి మున్సిపల్ కార్పొరేషన్ ఓ ప్రచార వీడియోను పోస్టు చేసింది. �ందులో సినీనటి దియామీర్జా నటించిన దీపావళి ప్రకటన వివాదానికి దారితీసింది. దీనితో ఆ వీడియోను బీఎంసీ తొలగించింది. బీఎంసీ పోస్టు చేసిన వీడియోల్లో, కాలుష్యానికి దూరంగా ఉండాలంటూ నటి ప్రజలను అభ్యర్థించారు. దీనిపై బీజేపీ నాయకుడు అమిత్ సతమ్ అభ్యంతరం వ్యక్తంచేశారు. దీపావళి పండగను ఎలా చేసుకోవాలో ఎవరి దగ్గరా పాఠాలు నేర్చుకోవాల్సిన అవసరం లేదని ఆయన వ్యాఖ్యానించారు. దీపావళి పండగ దేశ సంస్కృతిలో ఒక భాగమని, దియాను ఉద్దేశించి ఆయన ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు. ఈ విషయంపై కాస్త వివాదం చెలరేగడంతో ఆ వీడియో బీఎంసీ సోషల్ మీడియా ఖాతాల నుంచి ఎలాంటి వివరణ ఇవ్వకుండా తొలగించింది. భారీ శబ్దాలు, వాయు కాలుష్యం లేకుండా దీపావళి చేసుకోవాలంటూ బీఎంసీ ఇటీవల అవగాహన ప్రచారం చేపట్టింది. అందులో కొన్ని వీడియోలను పోస్టు చేయగా, వాటిల్లో ఒకదానిలో దియామీర్జా నటించారు.

అమెరికా మధ్యంతర ఎన్నికల్లో డెమొక్రాట్లు గెలిస్తే.. 'వీటో'తో అడ్డుకుంటా: డొనాల్డ్ ట్రంప్

మొదటి పేజి తరువాయి

ఒప్పందం చేసుకుంటారు" అని ట్రంప్ పేర్కొన్నారు. బిల్లులు ఆమోదంపై రిపబ్లికన్లు, డెమొక్రాట్లు ఒప్పందానికి రావడం ఇదే మొదటిసారి కాదని ఆయన అన్నారు. "ఏదో ఒక దశలో మనం ఒప్పందాలు చేసుకుంటాం. ఇదివరకు కూడా ఇలాగే జరిగింది. ఇది కొత్తేమీ కాదు" అని వ్యాఖ్యానించారు. అయితే, ఈ పరిస్థితి రాకుండా రిపబ్లికన్లే కాంగ్రెస్‌పై నియంత్రణను నిలుపుకుంటారని ఆశిస్తున్నట్లు ట్రంప్ చెప్పారు. "మేము విజయం సాధిస్తామని భావిస్తున్నాను.. కానీ ఒకవేళ గెలవకపోతే నేను ప్రతిదాన్నీ వీటో చేస్తాను. నేను వీటో చేస్తూనే ఉంటాను" అని ఆయన అన్నారు. ట్రంప్ ప్రస్తుత పదవీకాలంలో ఇప్పటివరకు కేవలం రెండుసార్లు మాత్రమే వీటో అధికారాన్ని ఉపయోగించారు. తన మొదటిసారి అధ్యక్ష పదవిలో ఆయన 10 బిల్లులను వీటో చేశారు.

ఏంటీ వీటో అధికారం?

అమెరికా కాంగ్రెస్ ఆమోదించిన బిల్లును తిరస్కరించే అధికారం ఆ దేశాధ్యక్షుడికి ఉంటుంది. అయితే, ప్రతినిధుల సభ (ఎశీబంవ శీట =వజూతీవంవత్ఘఅజవం), సెనేట్ రెండింటిలోనూ మూడింట రెండొంతుల మంది సభ్యులు ఆ బిల్లుకు అనుకూలంగా ఓటు వేస్తే, అధ్యక్షుడి వీటోను అధిగమించి కాంగ్రెస్ ఆ బిల్లును చట్టంగా మార్చవచ్చు.

మూడోసారి పోటీపై

ఈ ఇంటర్వ్యూలో మూడోసారి అధ్యక్ష ఎన్నికల్లో పోటీ చేసే అవకాశంపై కూడా ట్రంప్ మాట్లాడారు. "నాకు అవకాశం ఉంటే మళ్లీ పోటీ చేయడానికి ఇష్టపడతాను, కానీ రాజ్యాంగ నిబంధనలు చాలా స్పష్టంగా ఉన్నాయి" అని ఆయన చెప్పారు. ఎవరైనా రెండుసార్లకు మించి అధ్యక్షుడిగా ఎన్నిక కాకుండా నిరోధించే అమెరికా రాజ్యాంగంలోని 22వ సవరణను ఉద్దేశించి ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. అమెరికా మధ్యంతర ఎన్నికలు నవంబరు 3న



జరగనున్నాయి. ప్రతినిధుల సభలోని మొత్తం 435 స్థానాలకు, సేనెట్‌లోని 35 స్థానాలకు ఈ ఎన్నికలు జరుగుతున్నాయి. ప్రస్తుతం ప్రతినిధుల సభలో రిపబ్లికన్లకు స్వల్ప మెజారిటీ ఉండగా.. తిరిగి తమ చేతుల్లోకి తీసుకోవాలని డెమొక్రాట్లు ప్రయత్నిస్తున్నారు. ఆ సభపై పట్టు సాధించడానికి వారికి మరో మూడు స్థానాలు అవసరం.

రెవెన్యూ, అటవీ వివాదాలకు జాయింట్ సర్వేతో ఫుల్‌స్టాప్

గ్రామస్థాయి నుంచి రెండు శాఖల మధ్య సమన్వయం అవసరం

జాయింట్ సర్వేను స్వయంగా పర్యవేక్షిస్తా

ఉన్నతస్థాయి సమీక్షా సమావేశంలో మంత్రి పొంగులేటి

హైదరాబాద్, ప్రజాతంత్ర, నవంబర్ 2 : రెవెన్యూ, అటవీ భూముల సరిహద్దు వివాదాలకు శాశ్వత పరిష్కారం చూపాల్సిన అవసరం ఎంతైనా ఉందని రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. డాక్టర్ అంబేద్కర్ సచివాలయంలో రెవెన్యూ, ఫారెస్ట్ విభాగాలు, సర్వే, సెటిల్‌మెంట్ అధికారులతో సోమవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సరిహద్దు వివాదాల వల్ల సామాన్య ప్రజలు, రైతులు ఏమాత్రం నష్టపోకూడదని, రెండు విభాగాలు పూర్తి సమన్వయంతో జాయింట్ సర్వేలు నిర్వహించాలని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం రాష్ట్రంలో దశాబ్దాలుగా అపరిష్కృతంగా ఉన్న భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలనే సంకల్పంతో ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. భూ వివాదాలు లేని తెలంగాణ నిర్మాణమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. రెవెన్యూ, ఫారెస్ట్ విభాగాలు సంయుక్తంగా క్షేత్రస్థాయిలో సర్వేలు చేపట్టాలని, ఈ సర్వేలను ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, శాస్త్రీయ పద్ధతుల సహాయంతో నిర్వహించి భూములకు స్పష్టమైన సరిహద్దులను గుర్తించాలని సూచించారు. రాష్ట్రంలో ప్రధానంగా ఉమ్మడి ఖమ్మం, వరంగల్, అదిలాబాద్ జిల్లాల్లో ఎక్కువ మొత్తంలో అటవీ భూములు ఉన్నాయని, కొన్ని దశాబ్దాలుగా రెవెన్యూ, ఫారెస్ట్ విభాగాల మధ్య సరిహద్దు వివాదాలు ఉన్నాయని తెలిపారు. దీంతోపాటు పట్టా భూములు, రెవెన్యూ, ఫారెస్ట్ భూముల మధ్య కూడా వివాదాలు ఉన్నాయని, ఈ అంశాలన్నిటినీ పరిగణనలోకి తీసుకుని జాయింట్ సర్వేతో శాశ్వత పరిష్కారం చూపాలని సూచించారు. క్షేత్రస్థాయిలో భూముల వాస్తవ పరిస్థితులను పరిశీలించి రికార్డులు, మ్యాపులు, సర్వే వివరాలను సమగ్రంగా సరిపోల్చి వివాదాలకు తావు లేకుండా స్పష్టమైన హద్దులను నిర్ధారించాలన్నారు. ఈ సమస్యలను ఒక శాఖపై మరొక శాఖ బాధ్యతగా నెట్టివేసే ధోరణి విడనాడాలని, పరస్పర సమన్వయంతో పరిష్కార దిశగా అడుగులు వేయాలని మంత్రి స్పష్టం చేశారు. గ్రామస్థాయి నుంచి మండల, జిల్లా, రాష్ట్రస్థాయి వరకు రెవెన్యూ, అటవీ శాఖల అధికారులు నిరంతరం సమన్వయం చేసుకుంటూ పనిచేయాలని ఆదేశించారు. క్షేత్రస్థాయిలో పరిష్కరించగలిగే సమస్యలను అక్కడే పరిష్కరించాలని, ఉన్నతస్థాయి



నిర్ణయాలు అవసరమైన అంశాలను వెంటనే రాష్

సర్దార్ పటేల్ జయంతి సందర్భంగా దాతృతా ఫౌండేషన్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

హైదరాబాద్ ఉప్పల్ ప్రతినిధి కె శివ కుమార్ నవంబర్ 02 (ప్రజా న్యూస్ నెట్‌వర్క్):

సర్దార్ వల్లభభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకొని దాతృతా ఫౌండేషన్ ఆధ్వర్యంలో, సేవాభారతి, డాక్టర్ హెగ్డేవార్ బ్లడ్ సెంటర్ వారి సంయుక్త సహకారంతో ఉప్పల్‌లోని సాగర్ ఉన్నత పాఠశాల లో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉప్పల్ స్టేషన్ హౌస్ ఆఫీసర్, సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రామలింగారెడ్డి పాల్గొని యువతను ఉద్దేశించి మాట్లాడుతూ, రక్తదానం మరొకరికి ప్రాణదానం చేయడంతో సమానమని, ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా రక్తదానానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు.సర్దార్ వల్లభభాయ్ పటేల్ దేశ ఐక్యత కోసం చేసిన కృషి, సేవా స్ఫూర్తిని స్మరించుకుంటూ నిర్వహించిన ఈ





శిబిరంలో యువత, పెద్దలు, పలువురు ప్రముఖులు ఉత్సాహంగా పాల్గొని దాదాపు 80 మంది రక్తదానం చేశారు.ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన రక్తదాతలకు, సహకరించిన సంస్థలకు, ముఖ్య అతిథులకు దాతృతా ఫౌండేషన్ అధ్యక్షులు నామా శ్రావణ్,ఆకుల రుషికేష్ కృతజ్ఞతలు తెలిపి వారు మాట్లాడుతూ వైద్యశాలలో అత్యవసర సమయాల్లోనూ మరియు రక్తదానం సామాజ సేవ,మానవత్వానికి నిదర్శనం రక్త దానానికి కుల,మతాలకు అతీతంగా ఒకరి ప్రాణాన్ని మరొకరు కాపాడవొచ్చని,మన రక్తంతో మరొకరికి కొత్త జీవితాన్ని ఇవ్వొచ్చని తెలియచేశారు.

ఉప్పల్ లో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటర్ నమోదు మరియు అవగాహన కార్యక్రమం



హైదరాబాద్ ఉప్పల్ ప్రతినిధి కె శివ కుమార్ నవంబర్ 02 (ప్రజా న్యూస్ నెట్‌వర్క్) : నియోజకవర్గంలోని విద్యావంతులైన పట్టభద్రులకు స్ఫూర్తిగా నిలుస్తున్న ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి పిలుపు మేరకు, బచ్చా శివకుమార్ ఆధ్వర్యంలో ఈరోజు ఉప్పల్ ఓల్డ్ విలేజ్‌లో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఓటర్ నమోదు మరియు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మందుముల రజిత పరమేశ్వర్ రెడ్డి విచ్చేసి పట్టభద్రులకు ఓటు నమోదు ప్రాముఖ్యతను వివరిస్తూ అవగాహన కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో యువత పెద్ద ఎత్తున పార్టీలు, రాజకీయాలకు అతీతంగా పాల్గొని పట్టభద్రుల ఓటర్లుగా తమ పేర్లను నమోదు చేసుకోవడం జరిగింది. యువతతో పాటు వారి తల్లిదండ్రులు కూడా ఎంతో ఆసక్తిగా పాల్గొన్నారు విద్యావంతుల భాగస్వామ్యమే ప్రజాస్వామ్యానికి బలం. ప్రతి పట్టభద్రుడు తన ఓటు హక్కును నమోదు చేసుకొని ప్రజాస్వామ్య ప్రక్రియలో భాగస్వామి కావాలని.ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు.

తాగునీటి ఎద్దడి నివారణకు అందోల్‌జోగిపేట మున్సిపాలిటీ ముందస్తు చర్యలు చైర్మన్ కృష్ణారెడ్డి అధ్యక్షతన అత్యవసర సమావేశం.

ప్రజా న్యూస్ నవంబర్ 2 అందోల్ ప్రతినిధి (మహమ్మద్ అభేద్)

రానున్న వేసవిలో పట్టణ ప్రజలకు తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా అందోల్‌జోగిపేట మున్సిపాలిటీ ప్రత్యేక కార్యాచరణ సిద్ధం చేసింది. ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు నెలకొనడం, భూగర్భ జలాలు తగ్గిపోతున్న నేపథ్యంలో ముందస్తు చర్యలు చేపట్టేందుకు మున్సిపల్ చైర్మన్ ఎస్. కృష్ణారెడ్డి అధ్యక్షతన మున్సిపల్ కార్యాలయంలో అత్యవసర సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో తాగునీటి సరఫరా, ప్రత్యామ్నాయ ఏర్పాట్లపై చర్చించి కీలక నిర్ణయాలు తీసుకున్నారు. నీటి లభ్యత, అవసరాలను దృష్టిలో ఉంచుకొని ముందస్తు చర్యలు చేపట్టాలని నిర్ణయించారు. అవసరమైన ప్రాంతాల్లో కొత్త బోర్లు వేయించడంతో పాటు ఇతర మార్గాల ద్వారా కూడా నీటి సమస్యను పరిష్కరించాలని ఏకగ్రీవంగా తీర్మానించారు.చైర్మన్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ, ప్రజలకు తాగునీటి కొరత రాకుండా మున్సిపాలిటీ తరపున అన్ని ముందస్తు చర్యలు తీసుకుంటామని తెలిపారు. అవసరమైన చోట్ల బోర్లు వేయించి ప్రత్యామ్నాయ నీటి వనరులను అందుబాటులోకి తీసుకొస్తామని పేర్కొన్నారు. ప్రజలు కూడా తాగునీటిని పొదుపుగా



వినియోగించాలని, నీటి కుళాయిలను నిర్లక్ష్యంగా వదిలేయకుండా బాధ్యతగా వ్యవహరించాలని విజ్ఞప్తి చేశారు.

వైస్ చైర్మన్ ఆకుల సత్యనారాయణ మాట్లాడుతూ, తాగునీటి సమస్య అనేది ప్రజలందరికీ సంబంధించిన అంశమని, వేసవి పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని ఇప్పటి నుంచే అప్రమత్తంగా ఉండాలని అన్నారు. రానున్న డిసెంబర్ నుంచి మిషన్ భగీరథ ద్వారా సరఫరా అయ్యే నీటి సరఫరాలో అవకాశాలు తక్కువగా ఉన్న నేపథ్యంలో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు అవసరమని అభిప్రాయపడ్డారు.ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్, కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

అనాస్ వలీమా విందులో పాల్గొన్న కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకులు





ప్రజా న్యూస్ నవంబర్ 2 అందోల్ ప్రతినిధి మహమ్మద్ ఆబేద్ అందోల్‌జోగిపేట

: ఆందోల్ ఫంక్షన్ హాల్‌లో ఫ్రూట్ షాప్ అనాస్ వలీమా డిన్నర్ రిసెప్షన్ వేడుక ఘనంగా జరిగింది. ఈ విందు కార్యక్రమానికి కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, క్‌జీఖీ సభ్యులు, ప్రెస్ రిపోర్టర్లు హాజరయ్యారు.ఈ సందర్భంగా నూతన వధూవరులకు నాయకులు శుభాకాంక్షలు తెలియజేసి, వారి వైవాహిక జీవితం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో సాగాలని ఆకాంక్షించారు. అలాగే క్‌జీఖీ సభ్యులు, షేక్ మహబూబ్ మొహమ్మద్ ఆబిద్ శుభాకాంక్షలు తెలిపారు ప్రెస్ రిపోర్టర్లు కూడా అనాస్‌కు అభినందనలు తెలియజేశారు.కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, నాయకులు, జర్నలిస్టుల సమక్షంలో వలీమా విందు ఆహ్లాదకరంగా జరిగింది.

తెలంగాణ సాయుధ పోరాట యోధుడు ప్రజాకవి సుద్దాల జానకమ్మ హనుమంతు చరిత్రను ప్రభుత్వము పాఠ్యపుస్తకాలో చేర్చాలని

ఐ ఎన్ టి యు సి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు గుంజ శ్రీనివాస్ ప్రభుత్వానికి విజ్ఞప్తి గూడ ఐలయ్య గౌడ్ కి సూరారం ఐ ఎన్ టి యుసి కార్యాలయంలో ఘనంగా సన్మానించడం జరిగింది

(కుత్బుల్లాపూర్). నవంబర్.2 (ప్రజా) న్యూస్ నెట్‌వర్క్..

ప్రజాకవి సుద్దాల జానకమ్మ హనుమంతు జాతీయ 20 26 అవార్డు అందుకున్న వామపక్ష ఉద్యమ నేత కార్మిక నాయకుడు గూడ ఐలయ్య గౌడ్ కి జీడిమెట్ల పారిశ్రామిక వాడలోని కార్మికులు ఐ ఎన్ టి యు సి కుత్బుల్లాపూర్ నియోజక వర్గం అధ్యక్షులు కృష్ణ గౌడ్ హెచ్ఎంటి కార్మిక సంఘం నాయకులు అధ్యక్షతన సూరారం ఐ ఎన్ టి యు సి కార్యాలయం లో ఘనంగా సన్మానం జరిగినది ఈ సందర్భంగా ఐ ఎన్ టి యు సి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు గుంజ శ్రీనివాస్ పాల్గొని మాట్లాడుతూ సమ సమాజ స్థాపన కార్మిక ఉద్యమ నేత గత 40 సంవత్సరాలుగా నిరంతరం కార్మికుల పేదల పక్షాన నిటారుగా నిలబడి పోరాడిన కాంగ్రెస్ నాయకులు ఐ ఎన్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఐలయ్య గౌడ్ ని గుర్తించినందుకు సుద్దాల ఫౌండేషన్ చైర్మన్ సినీ గే రచయిత రాష్ట్రపతి అవార్డు అశోకు తేజకు కార్మికుల పక్షాన హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాం ఉద్యమకారులను గుర్తించిన సుద్దాల ఫౌండేషన్ చాలా గొప్పదని తెలంగాణ రాష్ట్ర ఐ ఎన్ టి యు సి రాష్ట్ర అధ్యక్షులు గుంజ శ్రీనివాస్ అన్నారు ప్రజా ఉద్యమ నేత కార్మిక నాయకుడు ప్రజా నాయకుడు సమ సమాజ స్థాపన పోరాటంలో మార్పు కోసమే నిరంతరం పోరాడుతూ ప్రజల పక్షాన నిటారుగా నిలబడి కార్మికుల పక్షాన నిలబడి పోరాడి జైలు జీవితం గడిపిన గూడ ఐలయ్య గౌడు గొప్ప వ్యక్తికి తెలంగాణ సాయుధ పోరాట యోధుడు తన కలాన్ని గలాన్ని తూటాలుగా మార్చి ప్రజా చైతన్యం కల్పించిన సుద్దాల హనుమంతు అవార్డుతో ఐలయ్య గౌడు కు బాధ్యత పెరిగిందని వారి స్ఫూర్తితో కార్మిక వర్గానికి సేవ చేయాలని అన్నారు నాటి తెలంగాణలో నైజాం ప్రభుత్వంలో ప్రజా పాలన రావాలని కలలుగన్న ప్రజా కవి సుద్దాల హనుమంతు స్ఫూర్తితో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి తెలంగాణ రాష్ట్రంలో ప్రజా పాలన కొనసాగిస్తున్నారని అన్నారు ప్రజా పాలనలో కవులను కళాకారులను తెలంగాణ సంస్కృతిని ప్రపంచాన్ని చాటి చెప్పడానికి ప్రోత్సహిస్తున్నారని అన్నారు ఈ కార్యక్రమంలో ఐ ఎన్ టి యు సి జాతీయ కార్యదర్శి డాక్టర్ బుధాల అమర్ బాబు కాంగ్రెస్ మాజీ కౌన్సిలర్ గూడ వరమ్మ గ్రేటర్ హైదరాబాద్ ఐఎన్టీయూసీ అధ్యక్షులు చాంద్ పాషా కుత్బుల్లాపూర్ నియోజక వర్గం ఐఎన్టీయూసీ అధ్యక్షులు కృష్ణ గౌడ్ భవన నిర్మాణ కార్మిక సంఘం





అధ్యక్షులు బాబురావు రాష్ట్ర మీసేవ అధ్యక్షులు జాన్ఫర్ ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ వివిధ కంపెనీల నుండి వచ్చిన ఐ ఎన్ టి యు సి మహిళా నాయకులు అచ్చమ్మ సీతమ్మ రమ్య వాణి సువర్ణ వరలక్ష్మి తదితరులు పాల్గొని ఘనంగా సన్మానించారు

వచ్చే నెలలో పెళ్లి...ఇంతలోనే విషాదం..

విశాఖపట్నం, నవంబర్ 02 : ప్రజా న్యూస్ నెట్‌వర్క్, విశాఖపట్నం స్టాఫ్ రిపోర్టర్, పీ.ఎం. నాయుడు.



ఎంతో ఇష్టశీగా కొనుక్కున్న తన డ్రీమ్ వెహికిల్ లోనే.... తన ఊపిరి ఆగిపోయిందంటూ కన్నీళ్లు పెట్టుకుంటున్న స్నేహితులు... నాతయ్య పాలెం కిమ్స్ హాస్పిటల్ వెనుక ఉన్న చెరువులోకి దూసుకెళ్లిన తార్ వెహికల్... మురళీనగర్ కు చెందిన వరుణ్ 26 మృతి.. షీలానాగర్ లో కొత్త ఫ్లాట్ కు వెళ్తుండగా మలుపు వద్ద అదుపు తప్పి చెరువులోకి దూసుకెళ్లిన తార్..

నవంబర్ 29న నిర్వహించనున్న సబ్ ఇన్స్పెక్టర్ ప్రిలిమ్స్ పరీక్షలను వాయిదా వేయాలి

మిర్యాలగూడ నవంబర్ 2 (ప్రజా న్యూస్ నెట్‌వర్క్ పి వెంకటయ్య)

సోమవారం రోజునసచివాలయం లోని హోం శాఖ ముఖ్య కార్యదర్శి శిఖా గోయల్ కార్యాలయం లో విజ్ఞప్తి చేసిన బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగం గౌడ్.

నవంబర్ 29న నిర్వహించే సబ్ ఇన్స్పెక్టర్ ప్రిలిమ్స్ పరీక్షలు వాయిదా వేయాలని కోరుతూ సచివాలయంలోని హోం శాఖ ముఖ్య కార్యదర్శి శిఖా గోయల్ కార్యాలయం లో విజ్ఞప్తి చేసినట్లు బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగం గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా లింగం గౌడ్ మాట్లాడుతూ ఒకే రోజు రెండు కీలక పరీక్షలు నిర్వహించడం వల్ల అభ్యర్థులకు తీవ్ర నష్టం జరిగే అవకాశం ఉందని నవంబర్ 29న బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించే ఆల్ ఇండియా బార్ ఎగ్జామినేషన్ (ఏఐబిఇ)తో పాటు అదే రోజు సబ్ ఇన్స్పెక్టర్ (ఎస్సై) పరీక్షను నిర్వహించేందుకు నిర్ణయించడం పట్ల నిరుద్యోగ అభ్యర్థులు నష్టపోయే ప్రమాదం ఉందని ఈ రెండు పరీక్షలకు అర్హత కలిగిన అనేకమంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారని.ఒకే రోజు రెండు పరీక్షలు ఉండటంతో అభ్యర్థులు ఏదో ఒక పరీక్షకు దూరమయ్యే పరిస్థితి ఏర్పడుతోందనీ కావున ప్రభుత్వం,సంబంధిత పరీక్షల నిర్వహణ అధికారులు నిరుద్యోగ అభ్యర్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని నవంబర్ 29న నిర్వహించనున్న సబ్ ఇన్స్పెక్టర్ పరీక్షను వాయిదా వేసి,మరో తేదీని ప్రకటించాలి.

ప్రభుత్వ ఆసుపత్రుల్లో అత్యాధునిక MRI సేవలు రెండేళ్లలో

అందుబాటులోకి 'MRI మిషన్', పేద ప్రజలకు వరం: మంత్రి దామోదర రాజనర్సింహ.

ప్రజా న్యూస్ నవంబర్ 02 అందోల్ ప్రతినిధి (మహమ్మద్ అభేద్)

రాష్ట్రంలోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో అత్యాధునిక వైద్య నిర్ధారణ సేవలను అందుబాటులోకి తెచ్చేందుకు ప్రభుత్వం 'వీ=× మిషన్' కార్యక్రమాన్ని చేపట్టింది. ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్య (పీపీపీ) విధానంలో ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఎంఆర్ఐ పరీక్షలను పూర్తిగా ఉచితంగా అందించనున్నట్లు వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ తెలిపారు. ఈ సేవలు రెండేళ్లలో అందుబాటులోకి రానున్నాయి.

ఇప్పటివరకు ఎంఆర్ఐ పరీక్షల కోసం ప్రైవేటు ఆసుపత్రులు, డయాగ్నస్టిక్ సెంటర్లకు వెళ్లి భారీగా ఖర్చు చేయాల్సిన పరిస్థితి ఉండేది. ఈ కార్యక్రమంతో పేద, మధ్యతరగతి ప్రజలకు ఆర్థిక భారం తగ్గనుంది. అలాగే ప్రభుత్వంపై నిర్వహణ భారం కూడా సుమారు 20 శాతం వరకు తగ్గే అవకాశం ఉందని అధికారులు పేర్కొంటున్నారు. ఈ పథకాన్ని దశలవారీగా రాష్ట్రవ్యాప్తంగా విస్తరించేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. మెరుగైన వైద్య సేవలు అందించడంలో ఇది ఒక కీలక ముందడుగని, సామాన్య ప్రజలకు ప్రభుత్వ వైద్యంపై భరోసా పెరుగుతుందని అందోల్‌జోగిపేట మున్సిపాలిటీ వైస్ చైర్మన్ ఆకుల సత్యనారాయణ (చిట్టి బాబు) అభిప్రాయపడ్డారు. ఈ నిర్ణయం పట్ల పేద ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు





తీన్మార్ మల్లన్న పార్టీలోకి జర్నలిస్టు అశోక్ ..

ఎమ్మెల్సీ బరిలోకి!

- నేడు సాయంత్రం 7 గంటలకు తెలంగాణ రాజ్యాధికార పార్టీలో చేరిక...

- తీన్మార్ మల్లన్న సమక్షంలో పార్టీ కండువా కప్పుకోనున్న అశోక్ సార్...



మిర్యాలగూడ అక్టోబర్ 2 (ప్రజా న్యూస్ నెట్వర్క్ పి వెంకటయ్య)

నల్గొండఖమ్మంవరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి పోటీ చేయనున్న అశోక్ సార్!

గత పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత ఓట్లు 30 వేలకుపైగా.. రెండో ప్రాధాన్యత ఓట్లు 90 వేలకుపైగా సాధించిన అశోక్ సార్...గత ఎన్నికల్లో అధికార, ప్రతిపక్ష పార్టీలకు గట్టి పోటీ ఇచ్చిన నేతగా గుర్తింపు...బీసీ ఉద్యమాన్ని మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా తీన్మార్ మల్లన్నతో కలిసి ప్రయాణం...నేడు నల్గొండ క్లాక్ టవర్ సెంటర్‌లో భారీ బహిరంగ సభ.. అక్కడే చేరిక కార్యక్రమం...పదేళ్లపాటు నల్గొండలో జర్నలిస్టుగా పనిచేసిన అశోక్ సార్.. జర్నలిస్టు మిత్రులకు మద్దతు కోరుతూ పిలుపు...నల్గొండ రాజకీయాల్లో ఎమ్మెల్సీ ఎన్నికల వేళ మరో ఆసక్తికర పరిణామం!

వైఎస్సార్‌సీపీలో చేరిన వేముల వెంకటరమణ

పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన రాష్ట్ర కార్యదర్శి చిక్కాల రామారావు



పాయకరావుపేట, నవంబర్ 2 ప్రజా న్యూస్ నెట్వర్క్:

బీజేపీ మాజీ మండల అధ్యక్షుడు వేముల వెంకటరమణ వైఎస్సార్‌సీపీలో చేరారు. ఈ సందర్భంగా వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి, పెందుర్తి నియోజకవర్గ పరిశీలకుడు చిక్కాల రామారావు పార్టీ కండువా వేసి ఆయనను పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో అమలు చేసిన పథకాలు, ప్రజలకు అందించిన పాలన తనను ఆకట్టుకున్నాయని వేముల వెంకటరమణ తెలిపారు. అలాగే చిక్కాల రామారావు నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలు, పార్టీ నాయకులు, కార్యకర్తల పట్ల ఆయన చూపుతున్న ఆదరణ తనకు నచ్చాయని పేర్కొన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలకు అండగా ఉంటూ వారికి భరోసా కల్పించే విధానం నచ్చడంతో వైఎస్సార్‌సీపీలో చేరాలని నిర్ణయించుకున్నట్లు వేముల వెంకటరమణ ఈ సందర్భంగా వెల్లడించారు.

'మురసు' తుపాను ప్రభావం

: తిరుమలలో భక్తుల కోసం టీటీడీ ముందస్తు చర్యలు



మురసు తుపాను ప్రభావంతో తిరుమలలో ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో, శ్రీవారి దర్శనార్థం విచ్చేసే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా టీటీడీ యంత్రాంగం పటిష్ఠమైన ముందస్తు చర్యలు చేపట్టింది. భక్తుల భద్రత, సౌకర్యమే ప్రథమ ప్రాధాన్యమని, దర్శనం నుంచి అన్నప్రసాదం వరకు ఎక్కడా లోటుపాట్లు రాకుండా చూడాలని టీటీడీ అదనపు ఈవో సి.హెచ్. వెంకయ్య చౌదరి అధికారులను ఆదేశించారు. ఈ మేరకు సోమవారం తిరుమలలోని పద్మావతి అతిథి గృహంలో గల సుధర్మ సమావేశ మందిరంలో ఆయన వివిధ విభాగాల ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించి, పలు కీలక సూచనలు జారీ చేశారు.వర్షాల కారణంగా భక్తులు ఇబ్బంది పడకుండా, సాధ్యమైనంత వరకు క్యూలైన్లు కాంప్లెక్స్‌ల లోపలే ఉండేలా చూడాలని, త్వరితగతిన దర్శనం కల్పించాలని ఆయన స్పష్టం చేశారు. వర్షం వల్ల అన్నప్రసాద వితరణకు ఆటంకం కలగకుండా అవసరమైన చోట్ల టార్పాలిన్లు ఏర్పాటు చేసి, నిరంతరాయంగా భక్తులకు ఆహారం అందించాలని సూచించారు. వసతి గదులు, కంపార్ట్‌మెంట్లలో బస చేసిన భక్తులు సురక్షితంగా ఉండేలా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని స్పష్టం చేశారు. భారీ వర్షాల వల్ల విద్యుత్ సరఫరాలో అంతరాయాలు ఏర్పడే అవకాశం ఉన్నందున, విద్యుత్, ఇంజినీరింగ్ విభాగాల అధికారులు పూర్తి అప్రమత్తతతో ఉండాలని, ఏవైనా సమస్యలు తలెత్తితే తక్షణమే పునరుద్ధరణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు.ఘాట్ రోడ్ల భద్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని వెంకయ్య చౌదరి సూచించారు. వర్షాల కారణంగా కొండచరియలు విరిగిపడే లేదా చిన్న రాళ్లు జారిపడే ప్రమాదం ఉన్న ప్రాంతాలను గుర్తించి, అక్కడ నిరంతరం పర్యవేక్షణ జరపాలని తెలిపారు. అప్, డౌన్ ఘాట్ రోడ్లలో భద్రతా చర్యలను మరింత పటిష్ఠం చేయాలన్నారు. వర్షం కారణంగా నడక మార్గాల్లో, ఆలయ పరిసరాల్లో భక్తులు జారిపడి గాయపడే అవకాశం ఉన్నందున, వైద్య బృందాలను సిద్ధంగా ఉంచాలని, వారికి తక్షణమే ప్రథమ చికిత్స అందించేలా చూడాలని చీఫ్ మెడికల్ ఆఫీసర్‌కు సూచించారు.భక్తుల యాత్ర సురక్షితంగా, సులభంగా సాగేలా చూసేందుకు అన్ని విభాగాలు పరస్పర సమన్వయంతో ఒక బృందంగా పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. భక్తులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా స్వామివారిని దర్శించుకుని, క్షేమంగా తమ స్వస్థలాలకు తిరిగి వెళ్లేలా చూడటమే మనందరి బాధ్యత అని ఆయన గుర్తుచేశారు. ఈ సమావేశంలో టీటీడీ చీఫ్ ఇంజినీర్ మనోహరం, ఎస్ఇ వేణుగోపాల్, చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కుసుమకుమారి, అన్నప్రసాదం డిప్యూటీ ఈవో రాజేంద్ర తదితర అధికారులు పాల్గొన్నారు.

కరువు బారిన రైతాంగాన్ని ఆదుకోవాలి

- నష్టపోయిన రైతులకు ఎకరానికి రూ.50 వేల పరిహారం ఇవ్వాలి

- అఖిల భారత కిసాన్ సభ 36వ మహాసభలను జయప్రదం చేయాలి : రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఎస్. రమేష్ గౌడ్

(సంగారెడ్డి మండలం) నవంబర్ 2: ప్రజా న్యూస్ నెట్వర్క్ ప్రతినిధి సంతోష్ కుమార్..

కరువు బారిన పడిన రైతాంగాన్ని ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని రైతు సంఘం సంగారెడ్డి జిల్లా కార్యదర్శి ఎస్. రమేష్ గౌడ్ డిమాండ్ చేశారు. సోమవారం సంగారెడ్డిలోని సుందరయ్య భవన్‌లో నిర్వహించిన రైతు సంఘం సమావేశంలో ఆయన మాట్లాడారు.రాష్ట్ర ప్రభుత్వం కరువు మండలాలను ప్రకటించినప్పటికీ, రైతాంగాన్ని ఆదుకునేందుకు అవసరమైన ప్రత్యేక చర్యలు చేపట్టడం లేదని ఆయన విమర్శించారు. కరువు కారణంగా పంటలు నష్టపోయిన రైతులకు ఆహార పంటలకు ఎకరానికి రూ.30 వేల చొప్పున, వాణిజ్య పంటలకు రూ.50



వేల చొప్పున నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు.రైతులు బ్యాంకుల నుంచి తీసుకున్న రుణాలను వెంటనే మాఫీ చేయాలని, రుణాలను రీషెడ్యూల్ చేసి కొత్త రుణాలు మంజూరు చేయడం ద్వారా కరువు పరిస్థితుల్లో ఉన్న రైతాంగాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని రమేష్ గౌడ్ కోరారు.నవంబర్ 15 నుంచి 18 వరకు నల్లగొండ పట్టణంలో నిర్వహించనున్న అఖిల భారత కిసాన్ సభ 36వ మహాసభలను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. నవంబర్ 15న లక్ష మంది రైతులతో నిర్వహించనున్న బహిరంగ సభకు జిల్లాలోని రైతులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి జయప్రదం చేయాలని కోరారు.ఈ సమావేశంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు జయరాజు, సహాయ కార్యదర్శి భూషణం, జిల్లా కమిటీ సభ్యులు మాణిక్ రెడ్డి, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

రైతుల ధాన్యం కొనుగోళ్లలో జాప్యం సహించేది లేదు

- రైతులకు ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోళ్లు చేపట్టాలి.. బోనస్ బకాయిలను వెంటనే చెల్లించాలి


- కొనుగోలు కేంద్రాల్లో అన్ని వసతులు కల్పించాలి.. అధికారులకు ఎమ్మెల్యే చింత ప్రభాకర్ సూచన

(సంగారెడ్డి మండలం) నవంబర్ 2: ప్రజా న్యూస్ నెట్వర్క్ ప్రతినిధి సంతోష్ కుమార్..

రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ అధికారులకు సూచించారు. రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వ మద్దతు ధరకు కొనుగోలు చేయాలని, కొనుగోలు కేంద్రాల్లో పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టాలని స్పష్టం చేశారు.

సదాశివపేట మండలం పెద్దాపూర్ రైతు వేదికలో నందికంది పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే చింత ప్రభాకర్ ప్రారంభించారు. అనంతరం సంగారెడ్డి మండలం నాగపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కూడా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కొనుగోలు కేంద్రాల్లో రైతులందరికీ సమాన ప్రాధాన్యత కల్పించాలని, దళారీ వ్యవస్థకు తావులేకుండా నేరుగా రైతుల నుంచే ధాన్యం సేకరించాలని సూచించారు. ప్రతి క్వింటాల్ సన్న ధాన్యానికి ప్రభుత్వం ప్రకటించిన రూ.500 బోనస్‌ను తప్పనిసరిగా అందించాలని, గత ఏడాది నుంచి పెండింగ్‌లో ఉన్న బోనస్ బకాయిలను సైతం వెంటనే





రైతుల ఖాతాల్లో జమ చేయాలని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు.రైతులు ఎదుర్కొంటున్న విద్యుత్ కోతలు, పంట రుణాలు, ఎరువుల కొరత వంటి సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని కోరినట్లు వెల్లడించారు. కొనుగోలు కేంద్రాల్లో సరిపడా గన్నీ బ్యాగులు, టార్పాలిన్లు అందుబాటులో ఉంచడంతో పాటు ధాన్యం రవాణాలో ఎలాంటి జాప్యం జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు.

కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఏవైనా సమస్యలు ఎదురైతే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని, వాటి పరిష్కారానికి కృషి చేస్తానని భరోసా ఇచ్చారు.

రైతు బాగుంటేనే రాష్ట్రం, దేశం బాగుంటాయని పేర్కొన్న ఎమ్మెల్యే గారు ఉ రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర, ప్రభుత్వ ప్రోత్సాహకాలు సకాలంలో అందేలా చూడాలని అన్నారు. రైతుల సంక్షేమమే లక్ష్యంగా కొనుగోళ్ల ప్రక్రియలో అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ రాముగోపాల్, మాజీ సీడీసీ చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి, వైస్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు ఆంజనేయులు, చక్రపాణి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సుధీర్ రెడ్డి, అమరేందర్ రెడ్డి, సుధాకర్, లక్ష్మారెడ్డి, సర్పంచ్ అశోక్ గౌడ్, రాజు, మనీష్ గౌడ్, పీఏసీఎస్ డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

మీ వెంటే ఉంటా...!

బాలయ్య నగర్ ను మరింత అభివృద్ధి చేస్తా : బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్

- ప్రజా బంధువుకు "బాలయ్య నగర్" బస్తీ వాసుల ఘన స్వాగతం...!

- జై బిఆర్ఎస్...జైజై వివేకన్న నినాదాలతో మార్మోగిన బాలయ్య నగర్....

కుత్బుల్లాపూర్. నవంబర్.2 ప్రజా న్యూస్ నెట్వర్క్..

మౌలిక వసతుల కల్పననే లక్ష్యంగా 125 – గాజుల రామారం డివిజన్ బాలయ్య నగర్ లో దాదాపు 47.50 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్లను బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ సాయంత్రం ప్రారంభించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... నిరుపేదలు అధికంగా నివసించే బాలయ్య నగర్ బస్తీ నిలబెట్టేందుకు బస్తీ వ్యవస్థాపకులు ఎల్లయ్య చేసిన త్యాగం మరువలేనిదని, బాలయ్య నగర్లో మౌలిక వసతుల కల్పనలో భాగంగా గత పన్నండేళ్ళ కాలంలో కోట్లాది రూపాయల నిధులు వెచ్చించి భూగర్భ డ్రైనేజీ, సిసి రోడ్లు, వీధి దీపాలను ఏర్పాటు చేయడం జరిగిందని, రానున్న రోజుల్లో కూడా మౌలిక వసతుల కల్పనతో పాటు కమ్యూనిటీ హాల్ నిర్మాణము, బతుకమ్మ ఘాట్, ఛత్ పూజ గాట్లను నిర్మించేందుకు మరింత కృషి చేస్తానన్నారు.

ఈ కార్యక్రమంలో బాలయ్య నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు ఈ.నాగేష్ ఉపాధ్యక్షులు సిఎస్ఐ, ప్రధాన కార్యదర్శి ఈ.పార్వతి శ్యాంసుందర్, గంగయ్య, పాక్స్ డైరెక్టర్ పరుశ శ్రీనివాస్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు విజయ్ రాంరెడ్డి, సీనియర్ నాయకులు కస్తూరి బాల్ రాజ్, అడ్వకేట్ కమలాకర్, తెలంగాణ సాయి, నవాబ్ భాయ్, ఇబ్రహీం ఖాన్, నాయకులు , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.






హాస్పటల్లో పనిచేసిన మహిళ కార్మికులకు పెండింగ్ లో ఉన్న వేతనం ఇప్పించిన -- బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి

కుత్బుల్లాపూర్. నవంబర్.2 ప్రజా న్యూస్ నెట్వర్క్ ..

కూకట్ పల్లి నియోజకవర్గం లోని హౌసింగ్ బోర్డ్ లో విశిష్ట హాస్పిటల్ లో గత ఏడు నెలలుగా పని చేసిన వేతనం కోసం మహిళా కార్మికులు ఎంతో ఇబ్బందులు పడ్డారు విశిష్ట హాస్పటల్ యజమాన్యం నిర్లక్ష్యం వహిస్తూ మహిళా కార్మికులకు రావాల్సిన పెండింగ్ లో ఉన్న వేతనం నాలుగు 4,లక్షల 19000/- వేల రూపాయలు ఇవ్వాల్సి ఉండగా అవి ఇవ్వకపోవడంతో ఎవరైతే మనకు కార్మికుల పట్ల న్యాయం జరుగుతుందని తెలుసుకొని తోటి కార్మిక మిత్రుల ద్వారా బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి గురించి తెలుసుకొని, అతని కార్యాలయం వద్దకు వెళ్లి ఆ మహిళ కార్మికులకు జరిగిన అన్యాయం గురించి వివరించారు.. వెంటనే స్పందించిన రవి విశిష్ట హాస్పటల్ యజమాన్యం తో మాట్లాడి మహిళా కార్మికులు మొత్తం ఒక్కొక్కరికి రావాల్సిన వేతనం, జితేంద్ర ప్రసాద్ 60,000, వీరస్వామి 90,000, సాకేత్ 13000, శ్రావ్య 17000, సమత 15000, మనుష 8000, సుకన్య 40,000, నాగరాణి 55000, రేవతి 16000, జ్యోతి 18000, భాగ్యలక్ష్మి 17000, ఝాన్సీ 70,000, వేల రూపాయలు మొత్తం 4 లక్షల19000/- వేల రూపాయలు మొత్తం 12 మంది మహిళ కార్మికులకు చెక్కు రూపంలో అందజేయడం జరిగింది... మహిళా కార్మికులు మాట్లాడుతూ కార్మికుల కష్టజీతం ఇప్పించడంతో సహాయం చేసిన కార్మిక నాయకుడు రవికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.. ఈ కార్యక్రమంలో సంతోష్ గౌడ్, జగన్, సుదర్శన్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు...



ప్రజావాణి ని నిర్వహించాలని సిపిఐ మరియు జనసేన నాయకులు ధర్నా.

సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్ జనసేన అధికార ప్రతినిధి నల్లగిరి సతీష్

కుత్బుల్లాపూర్. నవంబర్.2 ప్రజా న్యూస్ నెట్వర్క్ ..

ప్రతి సోమవారం నాడు కలెక్టరేట్ కార్యాలయంలో జరిగే ప్రజావాణికి దూరప్రాంతాల నుండి ప్రజలు వెళ్లవలసి రావడం వల్ల వారికి ఇబ్బంది కలగకుండా స్థానిక రెవెన్యూ అధికారి కార్యాలయంలోని ప్రజావాణి నిర్వహించాలని గత మూడు నెలల క్రితం జీవో జారీ చేసినప్పటికీ కు రెవెన్యూ కార్యాలయంలో అధికారికంగా ప్రజావాణి నిర్వహించకపోవడం వల్ల నేడు సిపిఐ మరియు జనసేన పార్టీలో ఆధ్వర్యంలో ఎమ్మార్వో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. గత వారం మరియు గత నెల క్రితం కూడా ప్రజావాణి నిర్వహించాలని వినితిపత్రం ఇచ్చినప్పటికీ స్పందించకపోవడం వల్లే నేడు ఎమ్మార్వో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించాల్సి వచ్చిందని, ప్రజావాణి ఉండడం వల్ల ప్రజల తమ సమస్యలను నేరుగా అధికారులను కలిసి ఇచ్చే అవకాశం ఉంటుంది కాబట్టి ఎంతో కొంత ఆ సమస్య పరిష్కారం అవుతుందని ఆశతో ప్రజలు



ఉంటారని కానీ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్ల ప్రజావాణి కార్యక్రమం అనుకున్నంత మేరకు విజయం సాధించలేకపోతుందని దానికి ప్రధాన కారణం అధికారుల నిర్లక్ష్యమేనని సిపిఐ జిల్లా కార్యదర్శి అన్నారు. శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయ భూముల పైన హైకోర్టు తీర్పునిచ్చి నెలలు గడిచినప్పటికీ నేటికీ చర్యలు తీసుకోకపోవడం అదేవిధంగా జగద్గిరిగుట్ట మరియు గాజులరామారంలో అనేక భూకబ్జాలను కొనసాగుతున్నాయని వాటన్నిటిని పరిష్కరించాల్సిందిగా డిమాండ్ చేశారు. అనంతరం ఎమ్మార్వో బైరెడ్డి రాజేష్ కి వినతి పత్రం ఇచ్చి కచ్చితంగా ప్రజావాణి నిర్వహించాలని డిమాండ్ చేయగా వారు నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్ జనసేన అధికార ప్రతినిధి నల్లగిరి సతీష్ సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఏసురత్నం మండల కార్యదర్శి కే స్వామి సహాయ కార్యదర్శి హరినాథ్ రావు ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి మీ శ్రీనివాస్ సిపిఐ నాయకులు కే వెంకటేష్ సదానంద, సహదేవరెడ్డి శ్రీనివాస్ చారి మల్లేష్, ఇమామ్ యువజన సంఘం నాయకులు కీర్తి ,ప్రవీణ్ నరసింహ, జనసేన నాయకులు దుర్గాప్రసాద్,నవీన్,మహేష్, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

గుంటపల్లిలో చిక్కాల పద్మ రాజేశ్వరి ఎన్నికల ప్రచారం

ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి జడ్పీటిసి అభ్యర్థిగా తనను, ఎంపీటీసీ అభ్యర్థి యల్లదాన కర్ణను గెలిపించాలని కోరారు.



పాయకరావుపేట, నవంబర్ 2, ప్రజా న్యూస్ నెట్‌వర్క్:
గుంటపల్లి గ్రామంలో జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ బలపరిచిన జడ్పీటీసీ అభ్యర్థి చిక్కాల పద్మ రాజేశ్వరి, ఎంపీటీసీ అభ్యర్థి యల్లదాన కర్ణ గ్రామంలో ఓటర్లను కలుసుకుని మద్దతు కోరారు. ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి ఇద్దరినీ భారీ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. జడ్పీటీసీ అభ్యర్థి చిక్కాల పద్మ రాజేశ్వరి వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి, పెందుర్తి నియోజకవర్గ పరిశీలకుడు చిక్కాల రామారావు సతీమణి. ప్రజలకు సేవ చేసే అవకాశం కల్పించాలని ఆమె ఓటర్లను కోరారు. ఎన్నికల్లో తనకు మద్దతు తెలిపి గెలిపిస్తే ప్రజాసేవకు కృషి చేస్తానని విజ్ఞప్తి చేశారు.ఈ ప్రచార కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ పల్యాల లక్ష్మణ్ రావు, గవసాల శివ, వాడపర్తి కూసరాజు, అప్పారావు దాసు, చిక్కాల సూర్యనారాయణ, అప్పారావు, పాండు, గేదెల చిన అప్పలరాజుతో పాటు వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గాలి వానలకు దెబ్బతిన్న వరి పంటలను పరిశీలించిన ఎమ్మెల్యే

నష్టపోయిన రైతులకు తగిన పరిహారం అందించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశం

మిర్యాలగూడ నవంబర్ 2 (ప్రజా న్యూస్ నెట్వర్క్ పి వెంకటయ్య)

దామరచర్ల మండలంలోని బెట్టే తండా, రాళ్లవాగు తండా గ్రామాల్లో ఇటీవల వీచిన ఈదురుగాలులు, కురిసిన వర్షాలకు నేలకొరిగిన వరి పంటలను ఈరోజు మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి – సందర్శించారు...ఈ సందర్భంగా రైతులతో కలిసి దెబ్బతిన్న వరి పొలాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి, పంట నష్టానికి సంబంధించిన వివరాలను రైతులను అడిగి తెలుసుకున్నారు. అకాల గాలివానల కారణంగా పంట దెబ్బతిని తీవ్రంగా నష్టపోయిన రైతులకు అండగా ఉంటామని భరోసా కల్పించారు...అనంతరం సంబంధిత వ్యవసాయ, రెవెన్యూ శాఖ అధికారులతో ఫోన్‌లో మాట్లాడి, గాలివానల కారణంగా జరిగిన పంట నష్టాన్ని వెంటనే క్షేత్రస్థాయిలో అంచనా వేసి, నష్ట వివరాలతో నివేదికలు సిద్ధం చేయాలని సూచించారు... నష్టపోయిన ప్రతి రైతుకు న్యాయం జరిగేలా ప్రభుత్వ నిబంధనల ప్రకారం తగిన పరిహారం అందించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు...రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం అండగా ఉంటుందని, పంట నష్టపోయిన ప్రతి రైతుకు న్యాయం జరిగేలా కృషి చేస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు...ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు..



ఇబ్రహీంపేట గ్రామంలోని ప్రభుత్వ చేరువు భూమిలో అక్రమ బోర్లు మరియు అక్రమ కరెంటు ట్రాన్స్ఫారాల గురించి అనుముల మండల ఎంపీడీవో గారికి గ్రీవెన్స్ లో వినతి పత్రం ఇవ్వనైనది.

మిర్యాలగూడ నవంబర్ 2 (ప్రజా న్యూస్ నెట్వర్క్ పి వెంకటయ్య)

అనుముల మండలం (హాలియా)ఇబ్రహీంపేట గ్రామంలోని ప్రభుత్వ చెరువు చలక భూమి సర్వే నెంబర్లు ఎకరాలు విస్తీర్ణం:

16 – 7.24
17 – 11.30
68 – 7.38
.....
27.120

ప్రభుత్వ చెరువు భూమి 27 ఎకరాల 12 గుంటలు గల ప్రభుత్వ భూమిని గత సంవత్సరంలో నల్లగొండ జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం పోలీస్ బందోబస్తు నడుమున ప్రభుత్వ చెరువు భూమికి సర్వే చేసి హద్దులు ఏర్పాటు చేయడం జరిగినది. అయినను భూ కబ్జాదారుడైనటువంటి బిఆర్ఎస్ పార్టీ మాజీ ఒకటో వార్డు కౌన్సిలర్ అయినటువంటి నల్లబోతు వెంకటయ్య ఎ/ఆ పోశయ్య మళ్లీ యధావిధిగా సాగు చేసుకునే తీరు గ్రామ ప్రజలకు అర్థం కావట్లేదు దేశమంతా ఎల్ నినో ప్రభావంతో తీవ్ర సంక్షోభం కరువు ఎదుర్కొంటున్న పరిస్థితుల్లో కరెంటును మరియు నీరును అనుమతులు లేకుండా అక్రమంగా ఐదు బోర్లు(5) మరియు ఒక్క చిన్న చెరువు కుంట ద్వారా రెండు మూడు పై మోటర్లు ద్వారా నీటిని వాడుతూ అక్రమంగా దొంగ ట్రాన్స్ ఫార్మర్ 50 ఎజ(10 మోటార్లు లాగే ట్రాన్స్ఫార్మర్) లు పెట్టి ప్రభుత్వ భూమిలో బోర్లు వేసి కరెంటును వాడుకుంటున్న వ్యక్తి బిఆర్ఎస్ పార్టీ మాజీ 1వ వార్డ్ కౌన్సిలర్ అయినటువంటి నల్లబోతు వెంకటయ్య ఎ/ఆ పోశయ్య పై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు రెవిన్యూ శాఖ అధికారులు లిఖితపూర్వకంగా రాసి ఇవ్వాలని మనవి. ఒక ప్రభుత్వ భూమిలో ఎవరి అనుమతులు లేకుండా విచ్చలవిడిగా విద్యుత్ అక్రమంగా వాడుకుంటూ ప్రభుత్వానికి లక్షల రూపాయలు గండి కొడుతున్న వ్యక్తిపై చర్యలు తీసుకోకపోవడం అధికారుల తీరుపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అధికారులను తప్పుదోవ పట్టించినందుకు ప్రభుత్వ అనుమతి లేకుండా కరెంటు వాడుకుంటున్న వ్యక్తిపై చట్టపరమైన క్రిమినల్ కేసులు నమోదు చేయాలి. ఇబ్రహీంపేట గ్రామంలో ప్రభుత్వ చెరువు భూమిని అక్రమంగా సాగు చేసుకుంటూ అందులో విద్యుత్ స్తంభాలను, మోటార్లను, ట్రాన్స్ ఫార్మర్ లను అధికారులను తప్పుదోవ పట్టించి వాడుకుంటున్న వ్యక్తిపై చర్యలు తీసుకోవాలి. ఈ ప్రభుత్వ భూమిలో అధికారులు అనుమతులు ఇవ్వకుండానే సదరు వ్యక్తి అందులో వ్యవసాయ బోర్లు, విద్యుత్తు ట్రాన్స్ ఫార్మర్లు వేసి బహిరంగంగా ప్రభుత్వ ఆదాయానికి గండికొడుతూ సాగిస్తున్న అక్రమ సాగుపై



అధికారులు నోరు మెదపక పోవడానికి కారణాన్ని గ్రామస్తులకు తెలియజేయాల్సి ఉంది. ఎవరు అనుమతిస్తే సదరు వ్యక్తికి విద్యుత్తు వాడుకునేందుకు సహకరిస్తున్నారు చెప్పాల్సిన బాధ్యత అధికారులైన మీ పైన ఉంది.దీనిపై మండల తాసిల్దార్ అక్రమంగా సాగు చేసుకుంటున్న భూకబ్జాదారుడుపై విద్యుత్తును వాడుకుంటున్న సదరు వ్యక్తిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాము.

లింగమంతుల స్వామి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్ గారు



త్రిపురారం మండలం నవంబర్ 2 ప్రజా న్యూస్ నెట్వర్క్ రిపోర్టర్ గాసిరాం

త్రిపురారం మండలం,
పెద్దదేవలపల్లి గ్రామం శ్రీ లింగమంతుల స్వామి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన నాగార్జునసాగర్ మాజీ శాసనసభ్యులు భగత్ కుమార్ గారుఈ కార్యక్రమంలో త్రిపురారం సర్పంచ్ బైరం లక్ష్మి కృష్ణ, లోక్యతండ సర్పంచ్ జ్యోతి కాంతారావు, బొర్రాయపాలెం సర్పంచ్ రాయన బోయిన పుల్లయ్య యాదవ్, అనుముల శ్యాంసుందర్ రెడ్డి, అనుముల సుధాకర్ రెడ్డి, అనుముల శ్రీనివాస్ రెడ్డి, జంగిలి శ్రీనివాస్ యాదవ్, జంగిలి రామలింగయ్య, యాదవ్ తాటికొండ తిరుపతయ్య, బొడ్డు సాయిలు మండే వీరయ్య, రాచమల్ల సైదులు, కురాకుల వెంకటేశ్వర్లు, పిడిగం నాగయ్య, తాటి సత్యపాల్, వడ్డే సతీష్ రెడ్డి, దేవసాని శ్రీనివాస్ రెడ్డి, నడ్డి బాలరాజు యాదవ్ తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

బెట్టా తండాలో ఘనంగా ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభోత్సవ కార్యక్రమం! ఎమ్మెల్యే బి ఎల్ ఆర్.

మిర్యాలగూడ నవంబర్ 2
(ప్రజా న్యూస్ నెట్వర్క్ పి వెంకటయ్య)

దామరచర్ల మండలం బెట్టా తండ గ్రామపంచాయతీలో సోమవారం రోజున నిర్వహించిన ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభోత్సవ కార్యక్రమంలో మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి పాల్గొని ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేద కుటుంబాలకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, సొంత ఇల్లు లేని అర్హులైన పేద కుటుంబాలను గుర్తించి ఎలాంటి పైరవీలు, రాజకీయ ఒత్తిళ్లు లేకుండా పారదర్శకంగా ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తుందని తెలిపారు. ప్రతి పేద కుటుంబానికి సొంత ఇంటి కలను సాకారం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు:

దామరచర్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొర్ర నాగు నాయక్, స్థానిక సర్పంచ్ సైదా నాయక్, మాజీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాజుల శ్రీనివాస్, మాజీ ఎంపీపీ రవితేజ, సర్పంచ్ ఫోరం జిల్లా అధ్యక్షులు బెజ్జం సాయి, సర్పంచులు బంటు రేణుక,శ్ శంకర్ నాయక్, సిద్దు నాయక్, సుజాత, రవి నాయక్, రవీందర్ నాయక్, శ్రావణి నాగు నాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు రవీందర్ రెడ్డి, గోపాల్, మన్నెం నాగయ్య, పూర్ణ నాయుడు, బెట్టా తండా ఇంచార్జ్ రాంబాబు నాయక్, కిషన్ నాయక్, బి ఎల్ ఆర్ బ్రదర్స్ తదితరులు పాల్గొన్నారు.నిరుపేదల సొంతింటి కలను నిజం చేస్తూ.. ప్రతి పేద కుటుంబానికి అండగా ఇందిరమ్మ ప్రభుత్వం!



జిల్లా స్థాయి టోర్నమెంట్లో మహాత్మ జ్యోతిరావు పూలే విద్యార్థుల ప్రతిభ



చిలుకూరు అక్టోబర్ 02:(ప్రజా న్యూస్ నెట్ వర్క్ సూరిబాబు)

మండలం కేంద్రంలోని మహాత్మ జ్యోతిరావు ఫూలే బాలుర గురుకుల పాఠశాల విద్యార్థులు తిరుమలగిరిలో జరిగిన జిల్లా స్థాయి అండర్ 17 టోర్నమెంట్ సెలక్షన్ పోటీల్లో మొదటి బహుమతి సాధించినట్లు ప్రిన్సిపల్ శోభారాణి తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఆ విద్యార్థులను ఉపాధ్యా యులు, విద్యార్థులు అభినందించారు. విద్యార్థులు రాష్ట్రస్థాయి టోర్నమెంట్లో ప్రతిభ చూపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో, పిఈటి లెనిన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాల్గొన్నారు..

పాయకరావుపేట నియోజకవర్గం లో ఆరు గ్రామాల్లో ప్రచారం చేసిన హోంమంత్రి అనిత, ఎంపీ సీఎం రమేష్

– మంగవరం, పెంటకోట, గోపాలపట్నం, మాసేబ్ పేట, సత్యవరం, అరట్లకోటలో హోంమంత్రి అనిత, ఎంపీ సీఎం రమేష్ ప్రచారం

– కూటమి అభ్యర్థులను గెలిపించాలని విజ్ఞప్తి..





పాయకరావుపేట, నవంబర్ 2 ప్రజా న్యూస్ నెట్వర్క్:
పాయకరావుపేట మండలంలోని ఆరు గ్రామాల్లో హోంమంత్రి వంగలపూడి అనిత, అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మంగవరం, పెంటకోట, గోపాలపట్నం, మాసేబ్ పేట, సత్యవరం, అరట్లకోట గ్రామాల్లో పర్యటించి ఎన్డీఏ కూటమి అభ్యర్థులకు ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు. ప్రచారానికి వచ్చిన నేతలకు ఆయా గ్రామాల్లో నాయకులు, కార్యకర్తలు, ప్రజలు స్వాగతం పలికారు. మహిళలు అడుగడుగునా హారతులు ఇచ్చి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ప్రచార రథంపై గ్రామాల్లో పర్యటించిన అనిత, సీఎం రమేష్ ప్రజలకు అభివాదం చేస్తూ కూటమి అభ్యర్థులకు మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా గ్రామాల్లో జై టీడీపీ, జై జనసేన, జై బీజేపీ నినాదాలు వినిపించాయి. అరట్లకోటలో జరిగిన ప్రచారంలో హోంమంత్రి అనిత మాట్లాడుతూ, గ్రామ ప్రజలు చూపిస్తున్న ఆదరణ, అభిమానం, ఆశీర్వాదం మరువలేనివని అన్నారు. గ్రామానికి గోదావరి జలాలు చేరడంతో రైతులు పంటలు సాగు చేసుకుంటున్నారని పేర్కొన్నారు. అరట్లకోటలో ఆరు నెలల్లో కళ్యాణ మండపం నిర్మించి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని హామీ ఇచ్చారు. చదువుకున్న, సమర్థత ఉన్నవారు రాజకీయాల్లోకి వస్తే గ్రామాల అభివృద్ధికి మరింత తోడ్పడుతుందని అనిత అభిప్రాయపడ్డారు. ఈ ప్రచార కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

వ్యవసాయ కళాశాల భూసేకరణ బాధిత రైతులకు న్యాయం జరిగే వరకు పోరాటం ఆగదు!

– అఖిలపక్ష ఐక్యతతో రైతుల హక్కుల కోసం ఉద్యమం : అమరరాపు ప్రవీణ్

– భూసేకరణ హామీలు అమలు చేయాలి..

– బాధిత కుటుంబాలకు న్యాయం చేయాలి!



హుజూర్‌నగర్, నవంబర్ 2, ప్రజా న్యూస్ నెట్‌వర్క్, జిల్లా ప్రతినిధి షేక్ అబ్దుల్ రజాక్ :
హుజూర్‌నగర్ మున్సిపాలిటీ పరిధిలో వ్యవసాయ కళాశాల నిర్మాణం కోసం భూములు కోల్పోయిన 1041 సర్వే నంబర్ పరిధిలోని బాధిత రైతులకు పూర్తిస్థాయిలో న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగిస్తామని 12వ వార్డు కౌన్సిలర్ అమరరాపు ప్రవీణ్ స్పష్టం చేశారు. భూసేకరణ సమయంలో నష్టపరిహారంతో పాటు ఇందిరమ్మ ఇళ్లు, అర్హులైన కుటుంబాల పిల్లలకు ఉద్యోగాలు కల్పిస్తామని ఇచ్చిన హామీలు ఇప్పటికీ పూర్తిస్థాయిలో అమలు కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. పెండింగ్‌లో ఉన్న పరిహారాన్ని వెంటనే చెల్లించాలని, అర్హులకు ఇళ్లు, ఉద్యోగాల హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. భూసేకరణ వివరాలు, పరిహారం పొందినవారు, ఇంకా పరిహారం అందని రైతుల వివరాలను పారదర్శకంగా వెల్లడించాలని కోరారు. ఈ సమస్యను రాజకీయాలకు అతీతంగా తీసుకొని అన్ని పార్టీల నాయకులు రైతులకు అండగా నిలవాలని పిలుపునిచ్చారు. అఖిలపక్ష ఐక్యతతో రైతుల హక్కుల కోసం పోరాటం కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో 6వ వార్డు కౌన్సిలర్ శీలం శ్రీను నాగమణి, 7వ వార్డు కౌన్సిలర్ వల్లపు నాగరాజు, 15వ వార్డు కౌన్సిలర్ నలగొస్థ శ్రీనాథ్ (చంటి) సుజాత, 16వ వార్డు కౌన్సిలర్ చిట్టిపోతుల రమేష్, బాధిత రైతులు పాల్గొన్నారు.

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ జెండా ఎగరడం ఖాయం

- అర్హులైన పట్టభద్రులందరూ ఓటరుగా నమోదు కావాలి : రాకేష్ రెడ్డి

- కాంగ్రెస్ పాలనపై విమర్శలు.. ఓటరు నమోదు సమీక్షలో బీఆర్ఎస్ నేతల పిలుపు



హుజూర్‌నగర్ మండలం, నవంబర్ 2, ప్రజా న్యూస్ నెట్‌వర్క్, జిల్లా ప్రతినిధి షేక్ అబ్దుల్ రజాక్ :
ఉమ్మడి నల్లగొండ, వరంగల్, ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఓటరు నమోదు సమీక్షా సమావేశం హుజూర్‌నగర్ పట్టణంలోని శ్రీ లక్ష్మీనరసింహ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించారు. సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు, ఎమ్మెల్సీ అభ్యర్థి రాకేష్ రెడ్డి మాట్లాడుతూ ఈసారి ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ ప్రభంజనం సృష్టించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఓటరు నమోదుకు మిగిలిన నాలుగు రోజుల్లో పాత, కొత్త జాబితాలను పరిశీలించి అర్హులైన పట్టభద్రులందరూ ఓటరుగా నమోదు అయ్యేలా పార్టీ శ్రేణులు కృషి చేయాలని సూచించారు. కృష్ణా నది నుంచి గోదావరి తీరం వరకు విస్తరించిన ఈ ఎమ్మెల్సీ స్థానం పరిధిలో మూడు ఉమ్మడి జిల్లాలు, 34 అసెంబ్లీ నియోజకవర్గాలు, 188 మండలాలు, 44 మున్సిపాలిటీలు, నాలుగు వేల గ్రామాలు ఉన్నాయని తెలిపారు. గత ఎన్నికల్లో స్వల్ప తేడాతో వెనుకబడినప్పటికీ ఈసారి పార్టీ శ్రేణులంతా సైనికుల్లా పనిచేసి విజయం సాధించాలని పిలుపునిచ్చారు.
కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో అడుగడుగునా అవినీతి జరుగుతోందని, అన్ని వర్గాల ప్రజలు మోసపోయారని రాకేష్ రెడ్డి విమర్శించారు. మాజీ మంత్రి గుంటకండ్ల జగదీశ్ రెడ్డి మాట్లాడుతూ నవంబర్ 2వ తేదీ నాటికి హుజూర్‌నగర్ నియోజకవర్గంలో 13 వేల పట్టభద్రుల ఓట్లు నమోదయ్యాయని, అందులో బీఆర్ఎస్ చేర్పించినవి నాలుగు వేల ఓట్లు ఉన్నాయని తెలిపారు. అర్హులైన పట్టభద్రులందరూ ఓటరుగా నమోదు చేసుకునేలా నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని కోరారు. తెలంగాణకు సాగునీరు అందించకుండా ఆంధ్రప్రదేశ్‌కు నీళ్లు తరలించిందని, ప్రజలను మోసం చేసి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని ఆయన ఆరోపించారు. హుజూర్‌నగర్ నియోజకవర్గ సమన్వయకర్త ఒంటెద్దు నరసింహారెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి నల్లగొండ, ఖమ్మం, వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. సమావేశంలో కంచర్ల కృష్ణారెడ్డి, జక్కుల నాగేశ్వరరావు, కొప్పుల సైదిరెడ్డి, పిల్లుట్ల రఘుతో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

పాయకరావుపేట అభివృద్ధికి కృషి చేస్తాం: హోంమంత్రి అనిత

– 7వ సెగ్మెంట్‌లో కూటమి అభ్యర్థులకు మద్దతుగా ప్రచారం..– డ్రైనేజీ, రామాలయం, కమ్యూనిటీ హాల్ ఏర్పాటుకు హామీ





పాయకరావుపేట, నవంబర్ 2 ప్రజా న్యూస్ నెట్వర్క్:
వర్షం కురుస్తున్నప్పటికీ పాయకరావుపేట పట్టణంలోని 7వ సెగ్మెంట్‌లో హోంమంత్రి వంగలపూడి అనిత ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కూటమి అభ్యర్థుల తరఫున ప్రజలను కలుసుకుని, స్థానిక ఎన్నికల్లో వారికి మద్దతు ఇచ్చి గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా స్థానికులు ఆమెకు స్వాగతం పలికారు.
ప్రచారానికి వర్షాన్ని సైతం లెక్కచేయకుండా ప్రజలు తరలిరావడం ఆనందంగా ఉందని అనిత అన్నారు. పాయకరావుపేటలో ప్రజలకు సేవ చేసే నాయకత్వం ఉందని, అలాంటి నాయకులను ఎన్నుకుంటే ప్రాంతం మరింత అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. పట్టణంలో ప్రధాన రహదారి నిర్మాణ పనులు చేపడుతున్నామని, పేదల ఆకలి తీర్చేందుకు అన్న క్యాంటీన్‌ను ఏర్పాటు చేశామని వివరించారు.
పట్టణంలోని దుర్గా కాలనీలో డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరుస్తామని హోంమంత్రి హామీ ఇచ్చారు. పాయకరావుపేటలో రామాలయం, కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. అంబేద్కర్ పార్కును మరింత అభివృద్ధి చేస్తామని వెల్లడించారు. దుర్గా కాలనీతో పాటు ఇందిరా కాలనీ, రాజీవ్ కాలనీల అభివృద్ధికి కూడా ప్రాధాన్యత ఇస్తున్నామని చెప్పారు.
పట్టణంలో అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని అనిత స్పష్టం చేశారు. స్థానిక ఎన్నికల్లో కూటమి అభ్యర్థులకు ఓటు వేసి గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.
ఈ ప్రచార కార్యక్రమంలో జనసేన పార్టీ నేత తోట నగేష్, టీడీపీ పేట పట్టణ పార్టీ అధ్యక్షుడు యాళ్ల వరహాలబాబు, మండల పార్టీ అధ్యక్షుడు చించలపు పద్దు, బీజేపీ అనకాపల్లి జిల్లా యువ మోర్చా అధ్యక్షుడు శ్రీరంగం రమేష్ పాల్గొన్నారు. పేట జడ్పీటీసీ అభ్యర్థిని శ్రీరంగం బ్రమరేశ్వరి, 7వ సెగ్మెంట్ టీడీపీ ఎంపీటీసీ అభ్యర్థి పల్లా విలియం కేరి, 5వ సెగ్మెంట్ జనసేన అభ్యర్థిని ఇంజరపు మోనా, 6వ సెగ్మెంట్ టీడీపీ ఎంపీటీసీ అభ్యర్థి దువ్వు శ్రీనివాస్‌తో పాటు కూటమి నాయకులు పాల్గొన్నారు.

ఈరోజు ఆక్రమణలు తొలగించారు.. రేపటి నుంచి మళ్లీ యథావిధేనా?

– ఆపరేషన్ రోప్ నిరంతరం కొనసాగాలి.. ఒక్కరోజు చర్యలతో సరిపెట్టొద్దు!

– హుజూర్‌నగర్ ప్రధాన రహదారులపై ప్రతిరోజూ పోలీసుల పర్యవేక్షణ తప్పనిసరి



హుజూర్‌నగర్ పట్టణం,నవంబర్ 2, ప్రజా న్యూస్ నెట్‌వర్క్,జిల్లా ప్రతినిధి షేక్ అబ్దుల్ రజాక్ :
హుజూర్‌నగర్ పట్టణంలో ఈరోజు పోలీసులు ఆపరేషన్ రోప్ నిర్వహించి రహదారులపై దుకాణాల ముందు ఉన్న ఆక్రమణలను తొలగించారు. ఎస్ఐలు చలికంటి నరేష్, హనుమాన్ నాయక్ పోలీసు సిబ్బందితో కలిసి చేపట్టిన ఈ చర్యలతో రోడ్లు కొంతమేర ఆక్రమణల నుంచి ఖాళీ అయ్యాయి. అయితే ఈరోజు చేసిన చర్యలు రేపటి నుంచి కూడా కొనసాగుతాయా? లేక పోలీసులు వెళ్లగానే మళ్లీ పాత పరిస్థితి ఏర్పడుతుందా? అన్నది కీలకం. గతంలోనూ కొన్ని సందర్భాల్లో తనిఖీలు నిర్వహించిన తర్వాత తిరిగి ఆక్రమణలు కొనసాగుతున్న పరిస్థితులు కనిపించాయి. ఈసారి అలాంటి పరిస్థితి పునరావృతం కాకుండా పోలీసులు నిరంతర పర్యవేక్షణ చేపట్టాలి. పొట్టి శ్రీరాములు సెంటర్ నుంచి ఇందిరా చౌక్ వరకు, ఇందిరా చౌక్ నుంచి చింతల బజార్ మీదుగా జెటర్ రింగ్ రోడ్డు వరకు, ఇందిరా చౌక్ నుంచి కొత్త బస్టాండ్ వరకు, పొట్టి శ్రీరాములు సెంటర్ నుంచి గాంధీ పార్క్ వరకు ప్రత్యేకంగా కాలినడకన పర్యటించి రహదారుల పరిస్థితిని పరిశీలించాలి. దుకాణాల ముందు రోడ్లను ఆక్రమించి వస్తువులు పెట్టేవారిపై నిబంధనల ప్రకారం జరిమానాలు, కఠిన చర్యలు తీసుకోవాలి. అవసరమైన చోట సీసీ కెమెరాలను పరిశీలిస్తూ ఆక్రమణలు మళ్లీ ఏర్పడకుండా చూడాలి. ఈరోజు పోలీసులు చేసిన చర్యలు అభినందనీయమే అయినా, అవి ఒక్కరోజుకే పరిమితమైతే ప్రయోజనం ఉండదు. హుజూర్‌నగర్ ప్రజలకు కావాల్సింది ఒకరోజు రోడ్లు ఖాళీగా కనిపించడం కాదు.. ప్రతిరోజూ రహదారులపై ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా ఉండేలా పటిష్టమైన పోలీసు పర్యవేక్షణ. ఆపరేషన్ రోప్ నిరంతర చర్యగా కొనసాగినప్పుడే పట్టణంలో ట్రాఫిక్ సమస్యకు సరైన పరిష్కారం లభిస్తుంది.